

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 4 | డిసెంబర్ | 2025 | పేజీలు : 19


# సర్పంచ్ నువ్వా... నేనా

- సై...అంటే ..సై అంటున్న సర్పంచ్ అభ్యర్థులు
- తలనొప్పిగా మారిన గ్రూపు రాజకీయాలు
- స్వాగతం పలుకుతున్న సమస్యలు
- సర్పంచ్ అభ్యర్థులకు అనేక సవాళ్లు
- అభివృద్ధికి నోచుకోని గ్రామాలు
- సర్పంచ్ అభ్యర్థులకు షరతులు పెడుతున్న గ్రామస్తులు

**దంతాలపల్లి, డిసెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య):** గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో చాలామంది ఆశావాహులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అవుతున్నారు. పెద్ద వాళ్లతో పాటు ఈసారి యూత్ బరిలో నిలిచి సర్పంచ్ నువ్వా ...నేనా సై అంటే సై అంటున్నారు.మరో వైపు గ్రామాల్లో సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులకు అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. స్థానిక మిగతా 2లో..

## గ్రామాలను అద్భుతంగా తీర్చిదిద్దుకోవాలి

రాష్ట్ర మంత్రి సీతక్క ఏకగ్రీవ పంచాయతీల సర్పంచులకు సన్మానం



ములుగు, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య : గ్రామాలను ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో అద్భుతంగా తీర్చిదిద్దుకోవాలని రాష్ట్ర మంత్రి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి (సీతక్క) సూచించారు. ఏకగ్రీవ సర్పంచులుగా ఎన్నికైన ములుగు మండలం మిగతా 2లో..



## మహాధర్నా గ్రాండ్ సక్సెస్

ధర్నా లో పాల్గొన్న ఉమ్మడి జిల్లాకు చెందిన ఐజేయూ నేతలు

హనుమకొండ టౌన్ , డిసెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య): జర్నలిస్టుల సమస్యల సాధనకు టీయుడబ్ల్యూజె (ఐజేయూ) ఆద్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన మహా ధర్నాకు బుధ వారం హనుమకొండ జిల్లా నుండి భారీగా జర్నలిస్టులు మిగతా 7లో..




మేడారం మహా జాతరను

## విజయవంతం చేద్దాం

- గత పుణ్యం వల్లే తల్లులకు సేవ చేసే అదృష్టం దక్కింది
- మేడారం పూజారులతో సమావేశం
- జిల్లా ఎస్పి సుధీర్ రామనాథ్ కేకన్



2లో

## ఇసుక లారీ ఢీ కొని వ్యక్తికి తీవ్ర గాయాలు



3లో

## ఎన్నికల నిర్వహణపై నేరుగా ఫిర్యాదు చేయండి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 03 మేజర్ న్యూస్: 2వ సాధారణ గ్రామ పంచా యతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికలు పరిశీలనకు నియమించిన సాధారణ పరిశీలకులు ఫణీందర్ రెడ్డి చెల్పూర్ కెటిపిపి జెన్ కో విశ్రాంతి భవనంలో ప్రతి రోజు సాయంత్రం 4.00 గంటల నుండి 6.00 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటారని ఎన్నికలతో సంబం ధమైన సమాచారం, ఫిర్యాదులు లేదా ఇతర ఎన్నికల నిబంధనలకు సంబంధించిన అంశాలపై ప్రజలు నిర్దేశిత సమయంలో నేరుగా తమ దరఖాస్తులను పరిశీలకులకు అందజేయాలని ఆయన సూచించారు. అన్ని ఫిర్యాదులు, సూచనలు, సమాచారం నిర్దేశిత సమయాల్లో స్వీకరించబడ తాయని ఆయన తెలిపారు.

## గ్రామాలను అద్భుతంగా తీర్చిదిద్దుకోవాలి

మొదటి పేజీ తరువాయి..

అంకన్న గూడెం సర్పంచ్ కొట్టేం రాజు, రాయినిగూడెం సర్పంచ్ ఈసం సునీత, వెంకటాపూర్ మండలం అడవి రంగాపూర్ సర్పంచ్ దొంతర బోయిన లక్ష్మిలను బుధవారం క్యాంపు కార్యాలయంలో మంత్రి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గ్రామాలలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. గ్రామాభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా ఏకగ్రీవంగా సర్పంచులను ఎన్నుకోవడం సంతోషకరమని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు ఎండీ.చాంద్ పాషా, చెన్నోజు సూర్య నారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం మహా జాతరను విజయవంతం చేద్దాం

తాడ్వాయి డిసెంబర్ 03మేజర్ న్యూస్ సూర్య : వచ్చే యేడాది జనవరి 28చివరి వారంలో నిర్వహించనున్న మేడారం మహా జాతర విజయవంతం కోసం,సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజుల పూజారులు, కన్నెపల్లి ,మేడారం, యూత్ సభ్యులతో సమన్వయ చర్యలపై బుధవారం జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది మన జాతర అందరం ఒక జట్టులా కలిసి పనిచేస్తేనే జాతర విజయవంతం అవుతుందని,గత పుణ్యం వల్లే ఈ జాతరలో తల్లులకు సేవ చేసే అదృష్టం మనందరికీ లభించింది అని అన్నారు. పూజారులు, యువత కోసం ప్రత్యేక పాసులు జారీ చేసి పూజారులు ,యువత, పోలీస్ శాఖ మధ్య సమన్వయ లోపం లేకుండా కృషి చేస్తానని సూచించారు.మేడారం పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు విస్తృతంగా జరుగుతుండటంతో భక్తుల రద్దీ భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు ఇందుకోసం పదివేల మందికి పైగా పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

### ట్రాఫిక్ నియంత్రణ – పార్కింగ్ ఏర్పాట్లు

గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ మరియు పార్కింగ్ సమస్యలు లేకుండా మెరుగైన ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు.జాతరకు వచ్చే ప్రతి భక్తుడు సులభంగా దర్శనం చేసుకుని సురక్షితంగా తిరిగి ఇంటికి చేరేలా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని చెప్పారు.పూజారులు, యువత, మేడారం ప్రజలు, పోలీసులు – అందరూ ఒక కుటుంబంలా కలిసి పనిచేసి, ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ ఒక కుటుంబం లా పని చేసి మహా జాతరను విజయవంతం చేయాలనీ ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సమ్మక్క-సారలమ్మ పూజారులు, గోవిందరాజు, పగిడిద్ద రాజు పూజారులు ములుగు డీఎస్పీ రవీందర్, పస్రా సీఐ దయాకర్, తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, అభ్యుదయ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ నువ్వా..నేనా

మొదటి పేజీ తరువాయి..

సంస్థల ఎన్నికలు వాయిదా పడుతూ వచ్చాయి ఎన్నికల్లో పోటీ చేసే అన్ని పార్టీల అభ్యర్థులకు గ్రామాలు అనేక సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయి. గ్రామ పంచాయతీలకు నిధులు లేక కుంటుపడ్డాయి. నిధులు లేక పారిశుద్ధ్య పనులతో పాటు సిబ్బంది జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో కొన్ని గ్రామపంచాయతీలు ఉన్నాయి. అన్ని పార్టీల నాయకులు గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ అభ్యర్థులే గెలుస్తారని అంచనాలు వేస్తున్నారు. కానీ గ్రామాల్లో ప్రజలు,యువత పోటీ చేసే అభ్యర్థులకు షరతులు పెట్టి విధంగా ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. ఏది ఏమైనా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చు విపరీతంగా అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.మండలంలో కొన్ని గ్రామాల్లో ద్విముఖ పోటీ,మరికొన్ని గ్రామాల్లో త్రిముఖ పోటీతో సై...అంటే..సై నువ్వా...నేనా అనే రీతిలో అభ్యర్థులు సర్పంచ్ పీఠాన్ని దక్కించుకునేందుకు తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు.

### అభివృద్ధికి నోచుకోని గ్రామాలు

ప్రభుతం రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉద్దేశంతో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేస్తూ వచ్చింది. గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడింది. ఎన్నికలు నిర్వహించలేదనే నెపంతో కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు నిధులను నిలిపివేసింది. దీంతో గ్రామ పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా తయారైంది. భారం మొత్తం కార్యదర్శుల పై పడింది కొన్ని చోట్ల కార్యదర్శులు వీధి దీపాలకు పారిశుద్ధ్య పనుల మెయింటనెన్స్ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారి సొంత డబ్బులు చెల్లించి చిన్న చిన్న పనులు కొన్ని గ్రామాల్లో కార్యదర్శులు చేయించారు.

### స్వాగతం పలుకుతున్న సమస్యలు

గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు,వీధిదీపాలు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ,విద్య ,వైద్యం ,రైతు సమస్యలు, యువకులకు,విద్యార్థులకు గ్రంథాలయాలు ఏర్పాటు,ఇండ్లు లేని వారికి ఇండ్లు సమస్యలతో పాటు సర్పంచ్ అభ్యర్థులకు కోతులకు కుక్కలకు పరిష్కారం చూపించాలంటూ గ్రామ ప్రజలు షరతులు పెడుతున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో దయనీయ పరిస్థితి నెలకొంది గ్రామాల్లో గ్రామ ప్రజలు కోతులు, కుక్కల నుండి తమను తాను రక్షించుకుంటూ రైతులు తాము పండించిన పంటలను కూడా రక్షించుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వరి, మొక్కజొన్న కోతులు పంటను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి,కోతులను అరికట్టే దిశగా ప్రయత్నాలు చేయాలని ప్రజలు కోరుతున్నారు ఏది ఏమైనా సర్పంచ్



అభ్యర్థులు కోతుల,కుక్కల బెడద సమస్యతో పాటు వివిధ పనులు చేయుటకు అందుకు హామీ ఇవ్వాలని షరతులు పెడుతున్నారు. ఎమ్మెల్యే,ఎంపీ ఎలక్షన్ల కన్న సర్పంచ్ ఎన్నికల్లోనే గ్రామాల్లో నువ్వా నేనా అన్నట్లుగా తీరు ఉంటుంది. పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరగడంతో పాటు ప్రతి ఒక్కరూ తమ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆశపడుతున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు యువకులు ఆసక్తి చూపుతున్నారు.సర్పంచ్ పీఠాలు ఎవరిని వరించనున్నాయో వేచి చూద్దాం.

### తలనొప్పిగా మారిన గ్రూపు రాజకీయాలు

స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయ నాయకులకు తలనొప్పిగా మారింది. ఒకే పార్టీ మద్దతుదారులు ఇద్దరేసి చొప్పున సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లు వేయడంతో గ్రామపంచాయతీలో రాజకీయంగా వేడెక్కింది. అటు అధికార ఇటు విపక్ష పార్టీ నాయకుల అభ్యర్థులను గెలిపించుకోవడానికి వ్యూహాలు రచిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో తమ పార్టీకి మద్దతు తెలిపే నాయకుడిని గెలిపించుకుంటే వచ్చే ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల్లో సర్పంచులు కీలక పాత్ర పోషిస్తారు. దీంతో కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులు తమ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకోవడానికి ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తూ,ఇద్దరేసి నామినేషన్లు వేసిన దగ్గర బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఇటీవల పార్టీ శ్రేణులను హెచ్చరించిన విషయం విధితమే. పార్టీ ఆదేశానుసారం రెండేసి నామినేషన్లు వేసిన చోట బుజ్జగింపులతో ఒకరు విత్ డ్రా చేసుకుంటారా లేదా చేసుకోకుంటే ఎవరికి అనుకూలంగా పరిస్థితులు మారుతాయో నామినేషన్ ఉపసంహరణ గడువు వరకు వేచి చూడాల్సిందే.

# నెక్కొండ మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన

### నామినేషన్ కేంద్రాల పరిశీలన

నెక్కొండ,డిసెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండ మండలంలో బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పర్యటన సాగింది. గ్రామపంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో మండలంలోని అమీన్ పేట గ్రామంలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజకుమార్ ,ఎంపీడీవో డాక్టర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

### తొలి రోజు 27 నామినేషన్లు

నెక్కొండ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన తొలి రోజున బుధవారం 15 మంది సర్పంచ్ అభ్యర్థులు






నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే 11 వార్డు స్థానాలకు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ప్రధాన పార్టీల తరపున పోటీలో నిలిచే అభ్యర్థుల ఎంపిక ఇంకా పూర్తి కాకపోవడంతో నామినేషన్లు ఎక్కువగా దాఖలు కాలేదు. అలాగే బుధవారం కృత్తికా నక్షత్రం ఉండడంతో నామినేషన్లు దాఖలు చేయడానికి పలువురు సుముఖత వ్యక్తం చేయలేదు. జ్యోతిష సిద్ధాంతులను అడిగి తెలుసుకుని మంచి ముహూర్తం కోసం నిరీక్షిస్తున్నారు. గురు శుక్రవారాలలో అత్యధికంగా నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశం ఉంది. నాగారం అలంకాని పేట బొల్లికొండ లావుడియా వ్యాగ్యనాయక తండా పెద్ద కొరుపోలు రెడ్లవాడ గొట్లకొండ రామన్న గుట్ట తండా పత్తిపాక లలో ఒక్కొక్క నామినేషన్ దాఖలు కాగా సాయిరెడ్డి పల్లెలో రెండు నెక్కొండ లో మూడు నామినేషన్లు దాఖలయ్యాయి.

# ధాన్యం కొనుగోలులో జాప్యం వహించ వద్దు



### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్
### కొనుగోలు కేంద్రాలను పరిశీలన

మల్హర్, డిసెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య :కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు ఆలస్యం లేకుండా తరలించాలనీ, కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం మల్హార్రావు మండల పరిధిలోని రుద్రారం, యడ్లపల్లి, కొయ్యూరు, కొండంపేట్, వల్లంకుంట, తాడిచర్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సందర్శించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డీసీఎస్ఓ కిరణ్కుమార్, తహసీల్దార్ రవికుమార్, వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.సందర్శన సందర్భంగా అదనపు కలెక్టర్ పలు సూచనలు, ఆదేశాలు చేశారు. పీపీసి కేంద్రాల్లో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ ఎఫ్ఏక్యూ గ్రేడ్ వరి మాత్రమే కొనుగోలు చేయాలని ఇన్చార్జీలను ఆదేశించారు. తక్కువ ప్రమాణాల ధాన్యాన్ని స్వీకరించరాదని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు ఆలస్యం లేకుండా తరలించాలనీ, కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు చెల్లింపుల పురోగతిట్యాబ్లో ప్రతిరోజూ తప్పనిసరిగా అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఆలస్యం లేదా తప్పిదాల కోసం సంబంధిత ఇన్చార్జ్ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.రోజువారీ కొనుగోలు గణాంకాలు నోటీసు బోర్డు మీద స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.పర్చేజ్ రిజిస్టర్, రైతుల సమాచార రిజిస్టర్లను సక్రమంగా, ప్రతిరోజూ అప్డేట్ చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు.రైతులకు అవసరమైన సదుపాయాలుపీపీఎసీల వద్ద తాగునీరునీడ, కొలతల యంత్రాలు,పారదర్శక తూకం పరికరాలు వంటి సదుపాయాలుఅందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఇన్చార్జీలకు స్పష్టం చేశారు. కొనుగోలు కార్యక్రమంలో పారదర్శకత, సత్వర స్పందన, రైతులకు సేవాభావం పిపిసీ ఇన్చార్జీల ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. సందర్శనలో గుర్తించిన చిన్నపాటి లోపాలను తక్షణమే సరిదిద్దాలని, భవిష్యత్తులో పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రభుత్వం సూచించిన విధంగా పారదర్శకంగా మరియు వేగవంతంగా కొనుగోలు కార్యకలాపాలు కొనసాగాలని తెలిపారు. కేంద్రాల ఇంచార్జిలు కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా బాధ్యతతో సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

# ఇది మన జాతర - ఒకే జట్టులా కలిసి పని చేద్దాం

### మేడారం మహా జాతరను విజయవంతం చేద్దాం
### గత జన్మల పుణ్యం వల్లే తల్లులకు సేవ చేసే అదృష్టం దక్కింది
### జిల్లా ఎస్ పి కేకన్ సుధీర్ రామనాథ్





ములుగు క్రైం, డిసెంబర్ 03:(మేజర్ న్యూస్ సూర్య): జనవరి నెలలో నిర్వహించనున్న మేడారం మహా జాతర విజయవంతం కోసం అవసరమైన సమన్వయ చర్యలపై జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ ఈరోజు పూజార్లతో, అభ్యుదయ సంఘం యువతతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇది మన జాతర అందరం ఒక జట్టు లా కలిసి పనిచేస్తేనే జాతర విజయవంతమవుతుంది. గత జన్మల పుణ్యం వల్లే ఈ జాతర లో తల్లులకు సేవ చేసే జన్మలఅదృష్టం మనందరికీ లభించింది అని అన్నారు. సమన్వయం - భద్రతపై కీలక సూచనలు పూజారులు, యువత కోసం ప్రత్యేక పాసులు జారీ చేసి పూజారులు, యువత, పోలీస్ శాఖ మధ్య సమన్వయ లోపం లేకుండా కృషి చేస్తానని సూచించారు.ఈ సంవత్సరం మేడారం పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు విస్తృతంగా జరుగుతుండటంతో భక్తుల రద్దీ భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు ఇందుకోసం 10,000 మందికి పైగా పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్తో సమీక్షించి, పెండింగ్ లో ఉన్న పనులు త్వరగా పూర్తయ్యేలా విజ్ఞప్తి చేస్తానని ఎస్పీ గ అన్నారు.

#### ట్రాఫిక్ నియంత్రణ పార్కింగ్ ఏర్పాట్లు

గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు లేకుండా మెరుగైన ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు.జాతరకు వచ్చే ప్రతి భక్తుడు సులభంగా దర్శనం చేసుకుని సురక్షితంగా తిరిగి ఇంటికి చేరేలా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని చెప్పారుపూజారులు, యువత, మేడారం ప్రజలు, పోలీసులు అందరూ ఒక కుటుంబంలా కలిసి పనిచేసి, ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ మహా జాతరను విజయవంతం చేయాలనీ ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సమ్మక్క-సారలమ్మ పూజారులు, గోవిందరాజు, పగిడిద్ద రాజు పూజారులు ములుగు డీఎస్పీ రవీందర్, పస్రా సీఐ దయాకర్, తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, అభ్యుదయ యూత్ యువత కన్నెపల్లి యువత తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీ ఢీ కొని వ్యక్తికి తీవ్ర గాయాలు

మంగపేట, డిశంబర్ 3, సూర్య(మేజర్ న్యూస్):ఇసుక లారీ ద్విచక్రవాహనంని డీ కొట్టగా వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన ఘటన ములుగు జిల్లా మంగపేట మండలంలో చోటుచేసుకుంది. ప్రత్యేక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం పెరకలకుంటకి చెందిన సుదర్శన్ తన ద్విచక్ర వాహనంపై రాజుపేట వెళ్తున్న క్రమంలో మణుగూరు సైడ్ వెళ్తున్న ఇసుక లారీ రాజుపేట సీవారులోని ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో డీ కొట్టగా తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. ఇది గమనించిన చుట్టుప్రక్కల వారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో 108 ద్వారా వరంగల్ తరలించారు. ప్రస్తుతం సుదర్శన్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నప్పటికీ పలు చోట్ల తీవ్రంగా గాయాలు అయ్యాయని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ ఐ వెంటనే ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్టు తెలిపారు.




# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ టౌన్ డిసెంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థుల సమస్యలను అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి హాస్టల్ నిర్వహణలో లోపాలుంటే తక్షణమే సరిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లాలోని వెల్ఫేర్ హాస్టల్స్, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీవీబీల్లో) ఏర్పాటు చేసిన ప్రత్యేక కంప్లైంట్ బాక్స్లకు అందిన ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా కలెక్టరేట్ ఛాంబర్లో సంబంధిత శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుండి పలు సమస్యలపై ఫిర్యాదుల పెట్టె ద్వారా అందిన ఫిర్యాదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు అందించిన పిర్యాదులను పరిగణలోకి తీసుకునివాలీబాల్ కోర్టులు, మెడికల్ చెక్ అప్ కోసం మెడికల్ సూపర్వైజర్ ఏర్పాటు చేయాలని,నాణ్యత లోపం గల ఆహారం అందిస్తున్నారని,పేరెంట్స్ తో మాట్లాడడానికి టెలిఫోన్ సౌకర్యం కల్పన,భోజనం నాణ్యత, రోజువారీ సరఫరాపై అందిన ఫిర్యాదులు.ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని వెంటనే పరిష్కరించేలా సంబంధిత విభాగాల అధికారులకు కలెక్టర్ కఠిన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టి నివేదిక సమర్పించాలన్నారు. గీజర్స్, బ్లాంకెట్స్ లభ్యతపై ప్రత్యేక సమీక్ష చేసి హాస్టల్స్లో చలికాలం వేడి నీటి సౌకర్యం లభ్యతపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు.అవసరమున్న హాస్టల్స్ వివరాలతో కూడిన నివేదికలను తక్షణమే సమర్పించాలని సంక్షేమ విభాగ అధికారులను ఆదేశించారు.ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్ వారీగా హాట్ వాటర్ గీజర్స్, ఉలెన్ బ్లాంకెట్స్ వంటి తగిన వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. హాస్టల్ విద్యార్థుల వసతి, భోజనం, శుభ్రత, భద్రత, రోజువారీ ఆహార సరఫరా, డీలర్ల ద్వారా బియ్యం పప్పులు వచ్చే విధానం, ఆహార నాణ్యతపై కలెక్టర్ సమగ్రంగా ఆదేశాలు జారీ చేశారు. సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, తెలంగాణ మోడల్ స్కూల్స్, కేజీవీబీ హాస్టల్స్ సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.హాస్టల్స్లో పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణకు అధికారులు, వార్డెన్లు, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. సమీక్ష సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు భాగ్యలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్, , జి సి డి ఓ ఫ్లోరెన్స్, ఆర్ సి ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లయ్య



జఫర్ ఘడ్, డిసెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రానికి చెందిన కందకట్ల రాజయ్య(70) అనారోగ్యంతో మరణించడంతో బుధవారం స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మృతుడి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తపరిచారు అలాగే రాజయ్య పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు.పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లందుల బాబు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మంచాల అనిల్ కాంగ్రెస్ నాయకులు రోడ్డ రాజు ఎండీ ఉమెర్ అందుబాటులో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా పనిచేయాలి



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 3 (మేజర్ న్యూస్): దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా పని చేయాలని, దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులదని, వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక పురోగతిని ముందుకు తీసుకు వెళ్ళడానికి దివ్యాంగులను కలుపుకునే సమాజాన్ని రూపొందించడం అనే నేపథ్యంతో ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారి తుల రవి అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. దివ్యాంగుల హక్కులు, అవకాశాలు, సామాజిక బాధ్యతల పై ముఖ్య సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులది అన్నారు. వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని సూచించారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమం సంఘం ఆధ్వర్యం లో తెలియజేసిన పలు డిమాండ్లపై కలెక్టర్ స్పందించించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దివ్యాంగులు ఉపాధి



**దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు**

**ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులది**

**వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉంది**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



హామీలో కూడా నిర్దేశించిన లక్ష్యం మేరకు పనిదినాలు పూర్తిచేయాలని, అలాగే దివ్యాంగులు దివ్యాంగుల స్వయం సహాయ సంఘాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల వడ్డీలేని ఋణాలు వస్తాయి. కాబట్టి వాటిని వినియోగించుకొని ఆర్థిక స్థిరత్వం సాధించాలని దివ్యాంగులకు సూచించారు. ములుగు జిల్లాలో దివ్యాంగుల విద్య, ఆరోగ్యం, ఉపాధి, సామాజిక భద్రత రంగాల్లో వారికి సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకతను గుర్తు చేస్తుందని, అందులో భాగంగానే దివ్యాంగుల సామర్థ్యాలు, ప్రతిభను వెలికితీసే విధంగా ఇలాంటి వేదికలను ఏర్పాటుచేయడం దివ్యాంగుల పురోభివృద్ధికి దోహదపడుతుందని ఆకాంక్షించారు. మన సమాజం మరింత సమగ్రతతో, అభివృద్ధి దిశగా సాగాలంటే దివ్యాంగులను ప్రోత్సహించడం, వారి కోసం సౌకర్యాలు కల్పించడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా సంక్షేమాధికారి తుల రవి మాట్లాడుతూ చేస్తూ దివ్యాంగులు దైవంతో సమానం అని, వారు విభిన్న ప్రతిభా పాటవాలు కలిగిన వారని అన్నారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో ఇప్పటివరకు దివ్యాంగులకు అందించిన సేవలను వివరించారు. దివ్యాంగుల కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని, అర్హులైన దివ్యాౌగులు వాటిని వినియోగించుకొని స్వయం సమృద్ధిని సాధించాలని కోరారు. అనంతరం దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇప్పటివరకు



చేపట్టిన వివిధ కార్యక్రమాలను గూర్చి వివరించారు. డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యాంగులు తాము ఒంటరి అన్న భావనలో ఎప్పుడూ ఉండరాదని, సమాజం కూడా వారికి తోడుగా, వారి ఎదుగుదలలో అండగా నిలవాల్సిన అవసరముందని అన్నారు. అలాగే దివ్యాంగులైన చిన్నారుల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే డిఆర్డిఏ ద్వారా ఏటూరునాగారం, మంగపేట మండలాల్లో దివ్యాౌగుల కొరకు ప్రత్యేక నైబర్ హుడ్ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని, వీటిల్లో ఒక స్పీచ్ థెరపిస్ట్, ఫిజియో థెరపిస్ట్ కౌన్సిలర్ లు ప్రతినెల 1వ 16వ తారీఖులో మంగపేటలో అలాగే 8వ, 23వ ఏటూరునాగారంలో అందుబాటులో ఉంటారని కావున జిల్లాలో అవసరమున్న దివ్యాంగులు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమం కోసం డిఆర్ డిఏ ద్వారా జిల్లాలో చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా దివ్యాౌగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్ సంయుక్తంగా మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మ న్యూనతతో కాకుండా ధైర్యంగా లక్ష్యం వైపు అడుగువేయాలని సూచించారు. ఒకప్పుడు సమాజంలో దివ్యాంగులు అంటే చిన్న చూపు ఉండేదని, సామాజిక అభివృద్ధి, అందరూ చదువుకోవడం తో ముఖ్యంగా దివ్యాంగుల్లో తమ హక్కులపై స్పష్టమైన అవగాహన, ఆత్మ గౌరవం పై బలమైన పట్టుదల ఏర్పడిందని అన్నారు. దివ్యాంగుల సంరక్షణ, అభివృద్ధి, సంక్షేమం కొరకు 2016లో ప్రత్యేక చట్టాన్ని చేయడం జరిగిందని, ఈ చట్టాన్ని దివ్యాంగులు తప్పక వినియోగించుకోవాలని సూచించారు. గతవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసి పాల్గొని విజేతలుగా నిలిచిన దివ్యాంగ క్రీడాకారులకు అందరికీ ముఖ్య అతిథి చేతుల మీద మెడల్స్, బహుమతులు మరి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఏ, ఏపిడి లు, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పూజారి మాణిక్యం, కనకం రాజు, సంఘం సభ్యులు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కార్యక్రమ ఇంచార్జ్ నాగేంద్ర, కొర్ర శంకర్, మహమ్మద్ మీర్జా బేగ్, ఎఫ్ ఆర్ ఓ గణేష్, డిసిపిఓ ఓంకార్, డిసిపి యు, సిహెచ్ ఎల్, సఖి విభాగాల సిబ్బంది, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత ఎన్నికల నిర్వహణపై ర్యాండమైజేషన్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 03 మేజర్ న్యూస్: రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందికి ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగాసాధారణ పరిశీలకులు మాట్లాడుతూఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ టి పోల్ పోర్టల్ ద్వారా మొదటి విడత ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఓపిఓలకు రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి డివిజన్ పరిధిలోని గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి మండలాలకు చెందిన 82 గ్రామ పంచాయతీలు, 712 వార్డుల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఓలకు ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా విధులు కేటాయించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నియమావళిని పరిగణనలోకి తీసుకొని పారదర్శకంగా ర్యాండమైజేషన్ చేపట్టామని పరిశీలకులు వివరించారు. పిఓలు 855 మంది, ఓపిఓలు 1084 మంది మొత్తం 1939 మంది సిబ్బందిని రాండమైజేషన్ ద్వారా పోలింగ్ విధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీఓ శ్రీలత ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు ధాన్యంలో తరుగును తీయొద్దు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ సూర్య ప్రతినిధి, డిసెంబర్ 3 ,మేజర్ న్యూస్ సూర్య: రైతులు విక్రయించిన ధాన్యంలో తరుగు తీయకుండా రైస్ మిల్లర్లు ధాన్యాన్ని దింపుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కస్టమ్ మిల్లింగ్ రైస్, ధాన్యం కొనుగోలు అంశాలు, జిల్లాలోని ధాన్యం కోనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించినప్పుడు రైస్ మిల్లర్లు ధాన్యపు బస్తాలలో ఎక్కువగా తరుగు తీస్తున్నారని, తరుగు తీస్తుండడంతో నష్టపోతున్నామని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన అంశంపై పౌరసరఫరాలు శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ధాన్యం కేటాయించిన ప్రకారం మిల్లర్లు నిర్దేశిత సీఎంఆర్ లక్ష్యం చేరుకున్నారా అని, ఏ మిల్లుకు ఎంత ధాన్యం కేటాయించారు అనే వివరాలు తెలుసా అని మిల్లర్లను కలెక్టర్ అడిగారు. మిల్లులకు కేటాయింపు ప్రక్రియ ఎలా చేస్తున్నారు అని అధికారులను అడిగి తెలుసుకున్నాను. రైతులు విక్రయించిన ధాన్యంలో ఎందుకు తరుగు తీస్తున్నారని మిల్లర్లను అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రైతులు విక్రయించిన ధాన్యంలో ఎక్కువ తరుగును తీస్తున్నారనే విషయాన్ని తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. తరుగు లేకుండా ధాన్యపు బస్తాలను రైస్ మిల్లర్లు తమ మిల్లుల వద్ద దింపుకోవాలన్నారు. తరుగుతో రైతులను మిల్లర్లు ఇబ్బంది పెట్టొద్దన్నారు. సన్న, దొడ్డు రకాలు అనే వ్యత్యాసం లేకుండా



ధాన్యాన్ని మిల్లర్లు దింపుకోవాలన్నారు. 2024- 25 నిర్దేశిత సీఎంఆర్ లక్ష్యాన్ని మిల్లర్లు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మిల్లర్లు ధాన్యం దింపిన వెంటనే ఆన్లైన్లో అక్నాలెడ్జ్మెంట్లు ఇవ్వాలన్నారు. జిల్లాలో ఏ మిల్లుకు ఎంత ధాన్యం కస్టమ్ మిల్లింగ్ కు ఇచ్చారనే వివరాల జాబితా ను మిలర్ల కు అందజేయాలన్నారు. ధాన్యం కేటాయింపు పారదర్శకంగా చేయాలని అధికారులకు సూచించారు. ఏయే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏయే మిల్లులకు అలాట్ అయ్యాయనే వివరాలు మిల్లర్లకు తెలియాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎండి. వాజిద్ అలీ, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే మనకు ఆయుధం



## ఇందిరమ్మ పాలనను ఆశీర్వదించండి
## కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించండి
## పార్టీలో ఉంటూ అభ్యర్థి ఓటమికి ప్రయత్నిస్తే సహించం
## పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి



గీసుగొండ డిసెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): పరకాల నియోజకవర్గంలో 109 గ్రామాల్లో సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులే గెలవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గీసుగొండ మండలంలోని ఊకల్ క్రాస్ వద్ద గల ఎస్ఎస్ గార్డెన్ యందు గీసుగొండ ,సంగెం మండలాల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయి నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు,గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు మరియు పార్టీ ముఖ్య నాయకులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గ్రామపంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను గెలిపించాలని అన్నారు.ఆయా గ్రామాల్లోని ముఖ్యమైన నాయకులు చాలెంజ్ గా తీసుకుని 109 మంది సర్పంచులు కాంగ్రెస్ కండువాలతో తన వద్దకు తీసుకు రావాలి అన్నారు.గెలిచి వచ్చిన వారి గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు ఇచ్చే బాధ్యత తనదనీ అన్నారు.సర్పంచ్ ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ , మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు, మహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రెండు లక్షల రుణ మాఫీ, వరికి రూ.500 బోనస్, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడగాలన్నారు.మన పార్టీ వారే ఓటమికి ప్రయత్నిస్తే సహించం అని హెచ్చరించారు.మన కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఓటమికి ప్రయత్నం చేసే వారిని సహించబోమని పార్టీలో వారు ఎంతటి వారైనా క్షమించనన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ సీట్లు గెలుచుకుంటుందని,ప్రజలు కాంగ్రెస్ తోనే ఉన్నారు అని తెలిపారు.



## నామినేషన్ల స్క్రూటిని పరిశీలించిన కలెక్టర్ సత్య శారద



గీసుగొండ డిసెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఎలుకుర్తి హవేలీ లో నిర్వహిస్తున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియను జిల్లా కలెక్టర్ డా.సత్య శారద బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు.గ్రామపంచాయతీ క్లస్టర్ లోని జీ.పీలకు సంబంధించిన సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు దాఖలైన నామినేషన్లు ఈ స్క్రూటినిలో పరిశీలనకు వచ్చాయి.స్క్రూటిని టేబుళ్ల వద్ద జరుగుతున్న ప్రక్రియను కలెక్టర్ వివరంగా పరిశీలిస్తూ అభ్యర్థుల పత్రాలు సక్రమంగా పరిశీలించబడుతున్నాయో లేదో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల పరిశీలన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా స్క్రూటిని నిర్వహించాలని సూచించారు. స్క్రూటినిలో ఎన్నికల అధికారులు మండల తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్, ఎం.పి.ఓ పాక శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శులు నరేష్,స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ కు భగవద్గీత అందజేత

చిట్యాల, డిసెంబర్ 3 మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కి భగవద్గీత ను హనుమాన్ సేవా సమితి వ్యవస్థాపకులు రావుల శాయిరెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సాయి రెడ్డి మాట్లాడుతూ గీత జయంతి ని పురస్కరించుకుని ఇంటింటికి భగవద్గీత కార్యక్రమములో సామాజిక, దేశ భద్రతకు మనిషికి ఏకాగ్రత అవసరం అన్నారు. మానసిక నియంత్రణ, వ్యసనాలపై నియంత్రణ కు భగవద్గీత పటనము చాలా అవసరమని పేర్కొన్నారు. హనుమాన్ సే వా సమితి జూకల్ ద్వార భగవద్గీతలు పంపిణీ చేస్తున్నట్లు హనుమాన్ సేవా సమితి వ్యవస్థాపకులు రావుల శాయిరెడ్డి స్వామి తెలిపారు.

## పాఠశాలల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 03 మేజర్ న్యూస్: పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న సివిల్ పనులు, భవిత కేంద్రాలు నిర్వహణ, మరుగుదొడ్లు, చిల్డ్రెన్ విత్ స్పెషల్ నీడ్స్ సదుపాయాలు, కేజీబీవీలు, మోడల్ పాఠశాలల అభివృద్ధి పనులు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి రెవెన్యూ, విద్యా, ప్రణాళిక టిజి ఈడబ్ల్యు ఐడిసి, పీఆర్ ఇంజినీరింగ్, ప్రణాళిక శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి పనుల్లో ఎటువంటి ఆలస్యం జరుగకుండా వేగంగా పూర్తి చేయాలన్నారు.నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, ముఖ్యంగా మరుగుదొడ్లు భవిత కేంద్రాల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.సివిల్ పనుల పురోగతిని రోజువారీగా మానిటర్ చేసి, పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. విద్యార్థుల కోసం మౌలిక సదుపాయాలు వారి చదువు వాతావరణాన్ని మెరుగుపరిచేలా ఉండాలని పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి, నిర్ణీత గడువుల్లో పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, సిపిఓ బాబురావు, టిజిఈడబ్ల్యూ ఐడిసి ఈఈ అరుణ్ కుమార్, పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సమక్షంలో జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

ములుగు, సూర్య ప్రతినిధి డిసెంబర్ 3 (మేజర్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్., సాధారణ పరిశీలకుడు (ఎన్నికలు) ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్, హైదరాబాద్ సమక్షంలో బుదవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 146 గ్రామ పంచాయతీల సర్పంచ్, 1290వార్డులు స్థానాలకు, 1306 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డీపీఓ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.





# పోస్టల్ బ్యాలట్ పత్రాల పంపిణి సక్రమంగా జరగాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 3 ,మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగాపోస్టల్ బ్యాలట్ పత్రాలను సర్వీస్ ఓటర్లకు, ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు సరిగ్గా పంపిణి జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.పోస్టల్ బ్యాలట్ పంపిణి, నిర్వహణ పై బుధవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జడ్పీ సీఈఓ, డిపి ఓ, అన్ని మండలాల ఎంపీడీఓ లు, తహసీల్దార్ లతో, ఎంపీవో లతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గూగుల్ మీటింగ్ ద్వారా రివ్యూ నిర్వహించారు.ముందుగా పోస్టల్ బ్యాలట్ పంపిణి, నిర్వహణ తదితర అన్ని ప్రక్రియలకు సంబందించి మాస్టర్ ట్రైనర్ రామరాజు పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా అధికారులకు క్షుణ్ణం గా అవగాహన కల్పించారుఅనంతరం కలెక్టర్ మాట్లాడుతు మొదటి విడత పోలింగ్ జరిగే మండలాల్లో ఈ నెల 9 వ తేదీన ఎంపిడిఓ కార్యాలయం లో పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ కేంద్రం కు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.రెవెన్యూ శాఖ అధికారి గెజిటెడ్ అధికారిగా ఫారం 17 లో సంతకం చెయ్యడానికి అందుబాటులో ఉంటారన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల అధికారి దానికి సంబంధించిన వివరాలు నమోదు చేస్తారన్నారు. ఎవరికి అయితే పోస్టల్ బ్యాలట్ ఇస్తున్నామో వారి వివరాలు ఒక రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు . ఓటరు సహాయక కేంద్రం లో ఓటింగ్ గోప్యతకు భంగం కలగకుండా ఓటింగ్ కంపార్ట్ మెంట్ ఏర్పాటు చేయాలని తెలిపారు .సర్వీస్ ఓటర్లకు పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితా తయారైన తర్వాత 24 గంటల్లోపు పోస్ట్ ద్వారా గ్రామ పంచాయతీ ఎన్నికల అధికారి పంపాలన్నారు. వివరాలను రికార్డు చేయాలని సూచించారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ తిరిగి ఎంపీడీవో కార్యాలయం కు చేరినపుడు సంబంధిత ఎన్నికల అధికారి చేరిన






సమయం తేదీ రికార్డు చేయాలని, కౌంటింగ్ కు సమయానికి ఒక గంట ముందు చేరిన అన్ని పోస్టల్ బ్యాలెట్ లను కౌంటింగ్ కు అనుమతిస్తారన్నారు. జిల్లా స్థాయి లో కలెక్టరెట్ ఏవో, మండల స్థాయి లో తహసీల్దార్ లు నోడల్ ఆఫీసర్ గా ఉంటారనిమొత్తం ప్రక్రియ వీడియో గ్రాఫి చేయలని పేర్కొన్నారు. పోటీ చేసే అభ్యర్థులు కూడా ఈ ప్రక్రియ ను పరిశీలించవచ్చన్నారు.పోలింగ్ కు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని ఎంపిడిఓ లను ఆదేశించారు.పోలింగ్ జరిగే ప్రాంతాల లో ఫోటో ఓటర్ స్లిప్ పంపిణీ ఏర్పాట్లు చేయాలని సూచించారు.మొదటి విడత పోలింగ్ జరిగే మండలాల్లో ఈ నెల 6 న పోలింగ్ అధికారులకు రెండో విడత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.నేడు మొదటి విడత పోలింగ్ జరిగే మండలాల్లో అభ్యర్థుల తో ఎన్నికల వ్యయానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు కార్యక్రమ లో అభ్యర్థులు, మండల స్థాయి అధికారులు అభ్యర్థులు పాల్గొనాలన్నారు.అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలట్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ వివరించారు.ఎంపిడిఓ లు, తహసిలదార్లు, ఎన్నికల అధికారి రోజు విధులు గురించి ఎన్నికల కార్యక్రమ సన్నద్ధం గురించి వివరించారు.గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నిక, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉప సర్పంచ్ ఎన్నిక సందర్భంగా నిర్వహించాల్సిన ముఖ్య విధులు, వీటికోసం సవివరమైన ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడానికి ముందస్తు ప్రణాళిక, దూరదృష్టి అత్యవసరమన్నారు.సమయానుగుణంగా నిర్వహించాల్సిన ప్రణాళికను డైరీలో వ్రాసుకొని ప్రతి అంశం సకాలంలో పూర్తి చేస్తూ, ప్రతి విషయానికి సంబంధించి చేసిన పురోగతిపై రిమార్కులు వ్రాసుకోవాలన్నారు.దీనితో పాటుగా ఏవైనా సమస్యలు ఉన్నచో ఎప్పటికప్పుడు జిల్లా ఎన్నికల అధారిటీ లేదా డిప్యూటీ జిల్లా ఎన్నికల అధారిటీ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు.

# దివ్యాంగులకు సమాజంలో సమాన అవకాశాలు

## ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి రామలింగం

వరంగల్ లీగల్ డిసెంబర్ 3: మేజర్ న్యూస్ (సూర్య) సమాజంలో దివ్యాంగులకు సమాన అవకాశాలు ఉంటాయని హనుమకొండ ప్రధాన సీనియర్ సివిల్ న్యాయమూర్తి జి. రామలింగం అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హనుమకొండ గుండ్ల సింగారం ప్రాంతంలోని అతిధి మానసిక దివ్యాంగుల పిల్లల ఆశ్రమంలో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ కె. పట్టాభి రామారావు సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఎన్నో కార్యక్రమా లను నిర్వహిస్తుందన్నారు. దివ్యాంగులు తమ ప్రతిభను చాటుకునేందుకు, వారికి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, దివ్యాంగులు సాధిస్తున్న విజయాలను, వారి ధైర్యాన్ని గుర్తించడం, వారికి సమాజంలో సమాన అవకాశాలు కల్పించడం కొరకు ఆయా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ,దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలను




వివరించారు.దివ్యాంగులు సాధిస్తున్న విజయాలను మనం అభినందించాలని, సమాజంలో వారి భాగస్వామ్యాన్ని, సాధికారతను పెంచడానికి అందరి భాగస్వామ్యం అవసరమన్నారు.ఈ క్రమంలో వివిధ చట్టాలపై దివ్యాంగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ పాలకవర్గ సభ్యురాలు డాక్టర్ అనిత రెడ్డి ,అతిథి ఆశ్రమ నిర్వాహకులు ఎస్ సుజాత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








## వైకల్యం శరీరానికే గాని మనసుకు కాదు

### వర్ధన్నపేట ఎంఈఓ మామునూరు శ్రీధర్



వర్ధన్నపేట డిసెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య: వైకల్యం అనేది శరీరానికే గాని మనసుకు కాదని వర్ధన్నపేట మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్ అన్నారు. ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలోని భవిత సెంటర్ లో దివ్యాంగ చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీధర్ మాట్లాడుతూ దివ్యాన్గుల చిన్నారులలో వైకల్యంఅనేది వారి శరీరానికే గాని వారి మనసుకు కాదని వారి నైపుణ్యానికి అనుగుణంగా తర్ఫీదు నివ్వడానికే భవిత కేంద్రాలు ఉన్నవని వీటిని తల్లిదండ్రులు సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరారు. సమగ్ర శిక్షా వారు ఉచిత ఉపకరణాలు ఉచిత ఆపరేషన్స్ అలోవెన్సెస్ అన్ని ఇవ్వడం జరుగుతుందని ఫీజియోథెరపి సేవలు గూడా ఇవ్వ డం జరుగునని కాబట్టి భవిత కేంద్రం నందలి ఐ ఈ ఆర్ పి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ చిన్నారులకు భవిత కేంద్రాలు ఎంతగానో ఉపయుక్తమగును కాబట్టి కేంద్రాలను చిన్నారుల తల్లిదండ్రులు తప్పక ఉపయోగించు కొని చిన్నారుల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ప్రసన్న, సంధ్య, ఐ ఈ ఆర్ పి మంజుల ఫిజియోథెరపిస్ట్ స్వాతి, ఎమ్మార్సీ కోట వాణి, భాస్కర్, సిఆర్పిలు రమ, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



గణపురం రూరల్, మేజర్ న్యూస్ సూర్య: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖాధికారి అఫ్రోజ్ ఆధ్వర్యంలో గణపురం మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గణపురం మండలం లోని వివిధ పాఠశాలలు, గ్రామాల నుండి దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులకు ఆటలపోటీలు, చిత్రలేఖనం, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ధర్మారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోసుకుల వీరన్న మాట్లాడుతూ దివ్యాంగులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సరైన తర్ఫీదునిస్తూ, వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించినట్లయితే జీవితంలో చాలా గొప్ప స్థాయికి ఎదుగుతారని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు పాశిగంటి సురేందర్, ఐఇపిఆర్ దోమకుంట్ల జ్యోతి దివ్యాంగులైన విద్యార్థుల లక్షణాలు వివరిస్తూ ప్రభుత్వం అందించే సదుపాయాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ధర్మారావు పేట కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వీరన్న,ఉపాధ్యాయులు కుమారస్వామి,శ్రీధర్,జలేందర్ , చంద్రమౌళి,అనిత సి ఆర్పి లు సతీష్,రాజేష్ , మెసెంజర్ శంకర్ తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు

# మెరుగైన విద్యుత్ సరఫరా



### విద్యుత్ సరఫరా పనులు వేగవంతం

### జంపన్న వాగు వద్ద6 టవర్ల నిర్మాణం

### ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్

తాడ్వాయి డిసెంబర్ 03మేజర్ న్యూస్ సూర్య : ప్రతి రెండు సంవత్సరాలకు లక్షలాది భక్తులు తరలివచ్చే మేడారం కుంభమేళా జాతరకు యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ములుగు సర్కిల్ పరిధిలోని మేడారం 33/11 కెవి సబ్స్టేషన్ వద్ద అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఇప్పటివరకు 8 కిలోమీటర్ల మేర కవర్డ్ కండక్టర్ పనులు పూర్తి కాగా,భక్తుల రద్దీ పెరిగే సందర్భంలో విద్యుత్ లోపాలు లేకుండా ఉండేందుకు 70 కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 25 కిలోమీటర్ల మేర లైన్ పనులు పూర్తి అయినట్టు వెల్లడించారు. మిగిలిన పనులను ఈ నెల 20వ తేదీలోపు అన్ని పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యతలో ఎలాంటి రాజీపడవద్దని, భక్తులకు సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. అదనంగా సమ్మక్క సబ్స్టేషన్లో 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు జరుగుతోందని,విద్యుత్ అంతరాయం లేకుండా ఉండటానికి జంపన్న వాగు వద్ద 6 టవర్ పోల్స్ నిర్మాణం చేపట్టగా, అందులో 4 టవర్లు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. కొత్తగా నిర్మాణంలో ఉన్న 33/11 కెవి నార్లాపూర్ సబ్స్టేషన్ను ప్రత్యక్షంగా పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు. ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ఏజెన్సీలను ఆదేశించారు.పస్రా సెక్షన్ ఆఫీస్లో నిర్మిస్తున్న కంట్రోల్ రూం, డ్యూటీ రూం పనులను స్వయంగా పర్యవేక్షించారు గట్టమ్మ ఆలయం వద్ద నిర్మిస్తున్న 33/11 కెవి కొత్త సబ్స్టేషన్ కూడా జాతర సమయానికి తప్పకుండా ప్రారంభం కావాలని సూచించారు.లక్షలాది భక్తులు వచ్చే ఈ జాతరలో ఎటువంటి విద్యుత్ సమస్యలు రాకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, జాతర విజయవంతం కావడానికి విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ప్రతి పని నాణ్యతతో,సమయానికి పూర్తి కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎస్ఈ ఆనందం,డి.ఈ లు : సదానందం,పురుషోత్తం,ఏడీఈ లు రాజేష్ ,వేణుగోపాల్ ,సందీప్ పాటిల్,ఈ ఈ సివిల్ వెంకట్ రామ్ తదితరులు పాల్గొన్నారు.






## ప్రతి న్యాయవాది రాజ్యాంగ విలువల రక్షకుడు కావాలి

### వరంగల్ బార్ అధ్యక్షులు వలుస సుధీర్




వరంగల్ లీగల్ డిసెంబర్ 3: మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి న్యాయవాది రాజ్యాంగ విలువల రక్షకుడు కావాలని వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుదీర్ అన్నారు.వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాద దినోత్సవాన్ని బుధవారం బార్ అసోసియేషన్ అంబేద్కర్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత తొలి రాష్ట్రపతి, రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం బార్ అధ్యక్షులు సుధీర్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తి ప్రజాస్వామ్య రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని, న్యాయవాది కేవలం వాదనాపరుడు మాత్రమే కాక రాజ్యాంగ విలువలకు రక్షకుడని తెలిపారు. నైతికత, సేవాభావం, ప్రజా చైతన్య బాధ్యత న్యాయవాది వృత్తి పునాది సూత్రాలని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో న్యాయ సమన్వయంపై, న్యాయసేవల మెరుగుదలపై, నూతన న్యాయ విధానాలపై పలువురు సీనియర్ న్యాయవాదులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్ , వరంగల్ జిల్లా న్యాయవాద సంఘం ప్రధాన కార్యదర్శి డి. రమా కాంత్, కోశాధికారి సిరుమళ్ల అరుణ, సంయుక్త కార్యదర్శి రేవూరి శశిరేఖ, బార్ కార్యవర్గ సభ్యులు ఇజ్జగిరి సురేష్, మర్రి రాజు, సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నా గ్రాండ్ సక్సెస్






మొదటి పేజీ తరువాయి..

తరలి వెళ్లి ధర్నాలో పాల్గొన్నారు. ఉదయం 7 గంటలకు హనుమకొండ హరిత కాకతీయ హోటల్ నుండి బయలుదేరి హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల కార్యాలయంకు తరలి వెళ్లారు. ఈ



సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. హనుమకొండ జిల్లా నుండి తరలి వెళ్లిన వారిలో టీయుడబ్ల్యూజె (ఐజేయూ) రాష్ట్ర హౌసింగ్,వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వేణుమాధవ్,కంకనాల సంతోష్, జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, కోశాధికారి బచ్చు పురుషోత్తం, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య,కోశాధికారి బోళ్ల అమర్, యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు నల్లాల బుచ్చిరెడ్డి,నార్లగిరి యాదగిరి డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్,సిహెచ్ సోమనర్సయ్య, ఎం. రాజేంద్ర ప్రసాద్, సాయిరాం,వలిశెట్టి సుధాకర్,కె.దుర్గా ప్రసాద్, ఎండి నయీం పాషా,శ్రీహరి రాజు, బి. విజయ్ రాజ్,యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.








# ఎన్నికల విధులను పక్కాగా నిర్వహించాలి

## కలెక్టర్ సత్య శారద

చెన్నారావుపేట డిసెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల జాగరూకతతో వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. చెన్నారవుపేట మండలం ఉప్పరపల్లి క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ ఫారంలు, రిజిస్టర్లను పరిశీలించారు. మూడవ విడతలో మొదటి రోజు సర్పంచ్, వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ,






స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్పంచ్, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్ల వివరాలను వెంటనే రోజు వారీగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిబిసిడిఓ పుష్పలత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



దామెర, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య: నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామినేషన్ల ప్రక్రియను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం పరిశీలించారు. హనుమకొండ జిల్లాలో మూడో విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన దామెర క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో దామెర, ల్యాదెళ్ళ గ్రామ పంచాయతీలకు, ఒగ్లాపూర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఒగ్లాపూర్, దమ్మన్నపేట గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరిస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఉన్న ఎలక్షన్ నోటీస్, రిజర్వేషన్ల జాబితా లను పరిశీలించారు. ఆర్వోలు, ఏఆర్వోలతో నామినేషన్ల ప్రక్రియ గురించి కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఏర్పాట్లను, నామినేషన్ల ప్రక్రియను ఎంపీడీవో కల్పన జిల్లా కలెక్టర్ కు వివరించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద అధికారులు, సిబ్బంది, పోలీస్ భద్రత గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ అంబేద్కర్ భవన్ లో మహిళా శిశు దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం**

**అలరించిన దివ్యాంగుల సాంస్కృతిక ప్రదర్శనలు**

హనుమకొండ సూర్య ప్రతినిధి, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య: దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకు సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో జిల్లా మహిళా, శిశు,దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దివ్యాంగుల నుండి నేర్చుకోవాల్సిన చాలా విషయాలు మనకెంతో ఉన్నాయని, ఇక్కడ మీరు చేసిన ప్రదర్శనలతో తెలుస్తుందని పేర్కొన్నారు. ఏదో కావాలి అనుకునే మిగతా వారి కంటే ఉన్నంతలోనే మీరంతా ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ కార్యక్రమం ద్వారా తెలుస్తుందన్నారు. మిగతా వారితో దయ, కరుణ, సహానుభూతి, ఆత్మ గౌరవం, ఆత్మవిశ్వాసంతో ఉంటారని అన్నారు. ఇలాంటి లక్షణాలు అందరిలో ఉంటే ఇంకా ఎక్కువగా పరస్పర గౌరవం సమాజంలో ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. పెన్షన్లు, భవిత కేంద్రాలు, స్కాలర్ షిప్పులు, ప్రత్యేక స్వయం సహాయక సంఘాలు, విద్యా, ఉపాధి, గృహ కల్పనలో దివ్యాంగులకు ప్రత్యేక కోటా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మనమున్న ఈ సమాజంలో మీరు కూడా ఎంతో ముఖ్యమైన భాగం అని పేర్కొన్నారు. సమాన గౌరవం ఇస్తే అందరికన్నా చాలా వేగంగా ముందుకు వెళ్తారనే ఉద్దేశంతోనే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చాలామంది ఎన్నో నైపుణ్యాలు కనబరిచారని, మంచి చిత్రకారులు, డాన్సర్లు సింగర్లు ఉన్నారని చెప్పారు. దివ్యాంగులు కృషి పట్టుదలతో రాణిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. దివ్యంగుల శక్తి సామర్థ్యాలకు ఎలాంటి పరిమితులు, హద్దులు లేవని అన్నారు. మనం అనుకుంటే తప్ప శక్తి సామర్థ్యాలకు ఎలాంటి పరిమితులు లేవని చెప్పారు. అందుకు సమాజానికి మీరే ఉదాహరణ అని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం తరపున దివ్యాంగులకు




సహాయ సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. దివ్యాంగుల సౌకర్యార్థం కోసం అంబేద్కర్ భవన్, కలెక్టరేట్ లో ర్యాంపు సౌకర్యం ఏర్పాటు చేయుటకు తక్షణ చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 3వ తేదీన అంతర్జాతీయ దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటామని పేర్కొన్నారు. వేడుకల్లో దివ్యాంగ బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొంటారని తెలిపారు. దివ్యాంగులకు బ్యాంకు రుణాలు మంజూరు ఉంటుందన్నారు. దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలన్నారు. వేడుకలలో భాగంగా బన్ను, వికాస్, లిటిల్ ఫ్లవర్ స్కూల్, స్పందన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ముగింపు సందర్భంగా వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన దివ్యాంగులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలతో పాటు మెడల్స్ బహూకరించారు. కార్యక్రమంలో డిఆర్డీవో మేన శ్రీను, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఇసంపెల్లి జోనా, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ కె.అనితా రెడ్డి, విద్యా ఫౌండేషన్ చైర్మన్ బిల్ల మహేందర్, దివ్యాంగ సంఘం ప్రతినిధులు రాజు, శ్రీనివాస్, సిడిపివో విశ్వజ, ఎఫ్ఆర్వో రవి కృష్ణ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ సుమలత, తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి మండలంలో కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులను అత్యదిక మేజార్టీలో గెలిపించుకుందాము

**మండల యూత్ అధ్యక్షుడు ఎడ్ల అనిల్ రెడ్డి**



జెడి మల్లంపల్లి నవంబర్ 3 (సూర్య మేజర్ న్యూస్ ): మల్లంపల్లి మండల ప్రచార కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్తులకు మద్దతుగా ప్రతి గ్రామానికి వెల్లడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్య క్షుడు ఎడ్ల అనిల్ రెడ్డి గారు మాట్లాడుతూ గౌరవపంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క మరియు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి సూచనల మేరకు మల్లంపల్లి మండలంలోని పది గ్రామపంచాయతి లకు సంబంధిన కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ మరియు వార్డు మెంబర్లను అత్యదికమే జార్టితో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గ్రామాలకు తండాలకు పల్లెల అభివృద్ధి ద్యేయంగా పనిచేసే వారిని గొలిపించుకుందామన్నిరు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకూడదు

## మండల విద్యాశాఖాధికారి టి ప్రభాకర్

వెంకటాపూర్(రామప్ప)డిసెంబర్ 3 మెజార్ న్యూస్ సూర్య: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల లో మండల స్థాయి దివ్యాంగుల విద్యార్థులకు ఆటల పోటీలు,క్యారమ్, మ్యూజికల్ చైర్ తదితర ఆటలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థునివిద్యార్థులకు మండల విద్యాశాఖాధి కారి టి. ప్రభాకర్, మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు చెన్న కేశవరావు చేతుల మీదుగా విజేతలకు బహుమతులను ప్రధానం చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ దివ్యాంగులు అవయవ లోపం వలన వారిని తక్కువచేసి చిన్న చూపు చూడడం సమంజసం కాదని ఎంతోమంది విద్యను నమ్ముకుని ఉన్నత మైన





స్థానంలో దివ్యాంగులు ఉన్నారని అన్నారు.తోటివి ద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా వారిపై చొరవచూపి సాటి విద్యార్థి వలె అన్ని రంగాల్లో ముందుండే విధంగా కృషిచేయాలని అన్నారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి రాధిక మాట్లాడుతూ దివ్యాంగులకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఎన్నో రకాలుగా సదుపాయాలను కల్పిస్తుందని వారి తల్లిదండ్రులు ఇలాంటి పిల్లలపై శ్రద్ధ చూపకుండా ఉండ కూడదని వారు కూడా మంచి ఉన్నతమైన స్థానంలో ఉండే విధంగా ప్రోత్స హించాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రాజయ్య,స్వప్న, సుమలత,ఐఆర్పీలు గంగాధర్, సుకన్య, సీఆర్పీ కుమార్ పాడ్య దివ్యాంగుల విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పశువుల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వంశీకృష్ణ, రాజశ్రీ

రాయపర్తి,డిసెంబర్ 3(మేజర్ న్యూస్ సూర్య): పశు సంపదను కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మామునూరు వెటర్నరీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రాజశ్రీ అన్నారు.బుధవారం మండలంలోని తీర్మలాయపల్లి గ్రామంలో జాతీయ సేవా పథకం లో భాగంగా మామునూరు వెటర్నరీ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పశువుల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.పాడి పశువులకు వ్యాధులు సోకితే పాల దిగుబడి తగ్గి రైతులు ఆర్థికంగా నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.రైతులు తమ పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.రైతులకు పశువులకు సంబంధించిన వ్యాధుల నివారణ వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఉచిత పశువైద్య చికిత్స శిబిరం రైతులకు గొప్ప చేయూతగా నిలిచిందని అన్నారు.పశుసంవర్ధక శాఖ వరంగల్, కారస్, సంస్థలు ఈ కార్యక్రమానికి కీలక సహకారం అందించాయని తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 240 పశువులకు ప్రత్యేక వైద్య సేవలు అందించబడ్డాయని,40 ఆవులు, 75 గేదెలు, 105 మేకలు, గొర్రెలు,20 కోళ్లకు వైద్యం చేయడం జరిగిందని అన్నారు.శిబిరంలో నట్టల నివారణ మందులు , గర్భ నిర్ధారణ పరీక్షలు, అవసరమైన మందుల పంపిణీ పూర్తిగా ఉచితంగా అందించారు.పశువులలో అనిస్ట్రస్, రిపీట్ బ్రీడింగ్, జనన సంబంధిత



సమస్యలు, గాయాలు, సంక్రామక వ్యాధుల వంటి అనేక సమస్యలకు నిపుణులు సమర్థవంతమైన సేవలు అందించారు. గేదెలల్లో రిల్లా ఆపరేషన్లు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శస్త్రచికిత్సల ద్వారా గేదెల ఆరోగ్య సమస్యలకు తక్షణ సమర్థవంతమైన పరిష్కారం అందించారు.ఉచిత వైద్య శిబిరంలో మామునూరు పశువైద్య కళాశాల ఫైనల్ ఇయర్ 31 మంది విద్యార్థులు పాల్గొని ప్రాక్టికల్ అనుభవాన్ని పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. ఎం. శ్రీనివాస రెడ్డి,మండల పశువైద్యాధికారి డాక్టర్ శృతి,డా. సాగి రాజు డా. జ్యోతి,డా. అనిల్ కుమార్ రెడ్డి,పశు వైద్య సిబ్బంది, గోపాలమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు



## కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎర్రబెల్లి

రాయపర్తి,డిసెంబర్ 3(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ ఎంపీటీసీ చిర్ర ఉపేంద్ర, పిఏసిఎస్ డైరెక్టర్ ఆవుల కేశవరెడ్డి,మాజి వార్డు మెంబర్ కర్ర ప్రవీణ్ రెడ్డి,వడ్డెర సంఘం నాయకులు రాపోలు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీనీ వీడి బుధవారం మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కర్ర రవీందర్ రెడ్డి,దేవేందర్, ఎల్లా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

## గీసుగొండ జడ్పీహెచ్ఎస్ ఎచ్ఎం - కె.సుభాష్

### ఎమ్మార్సీలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



గీసుగొండ డిసెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య)దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని గీసుగొండ హై స్కూల్ ఎచ్.ఎం కె.సుభాష్ అన్నారు.బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి గీసుగొండ హెడ్ మాస్టర్ సుభాష్ ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని అన్ని రంగాలలో రాణించాలని,ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.అనంతరం దివ్యాంగుల విద్యార్థులకు డ్రాయింగ్,పాటలు,డ్యాన్స్ పోటీలు నిర్వహించారు .పోటీలో గెలుపొందిన వారికి బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో దివ్యాంగ(సిఎ ఎస్ఎన్) విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, హైస్కూల్ ఉపాధ్యాయులు కళ్యాణి,వెంకట్రావు, జోస్నప్రభ,బాబు, లావణ్య,సారిక, సుధాకర్, రమణి,శంకర్ పాల్గొన్నారు.

# ఏకగ్రీవానికి జై కొట్టిన రెండు గ్రామాలు

**చిన్న వయసులోనే పాత తండా గ్రామ ప్రథమ పౌరుడిగా ఇస్లావత్ నరేష్**

**రాము తండా మొదటి సర్పంచ్ గా భూక్య మీటు నాయక్**

**ఇనుగుర్తి మండలంలో 2 సర్పంచ్,30 వార్డు స్థానాలు ఏకగ్రీవం**

**బరిలో ఉన్న సర్పంచ్,వార్డ్ అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు**





ఇనుగుర్తి, డిసెంబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య): పంచాయతీ ఎన్నికల నామినేషన్ ఉపసంహరణ గడువు బుధవారం సాయంత్రం 3గంటలకు ముగియడంతో ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఘట్టం పూర్తయింది. ఇనుగుర్తి మండలంలోని పాత తండా గ్రామ పంచాయతీలోని సర్పంచ్ స్థానంతో పాటు 8 వార్డు స్థానాలు, అదేవిధంగా ఇటీవల నూతనంగా ఏర్పడిన రాము తండా గ్రామ పంచాయతీలోని సర్పంచ్ స్థానంతో పాటు అక్కడ ఉన్న 8 వార్డు స్థానాలు,అయ్యగారిపల్లిలో 1 వార్డ్ స్థానం, లక్ష్మీపురంలో 4 వార్డ్ స్థానాలు, పెద్ద తండాలో 4 వార్డ్ స్థానాలు, తారసింగ్ తండాలో 1 వార్డ్ స్థానం, చీన్య తండాలో 4 వార్డ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మండలంలో మొత్తం 13 సర్పంచ్ స్థానాలకు గాను 2 స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 11 స్థానాలకు 36 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, 112 వార్డు స్థానాలకు 30 స్థానాలు ఏకగ్రీవం అవ్వగా మిగిలిన 82 స్థానాలకు 161 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిపోవడంతో బుధవారం రాత్రి బరిలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల అధికారులు గుర్తులను కేటాయించారు. నేటి నుంచి అభ్యర్థులు తమ గుర్తులతో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు.

## గ్రామ పాలన అధికారుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులుగా కుమార్, కరుణాకర్




భూపాలపల్లి టౌన్ డిసెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి మండలం గ్రామ పాలన అధికారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గాకుర్రె కుమార్,లింగంపల్లి కరుణాకర్ లు ఎన్నికయ్యారు.అసోసియేట్ అధ్యక్షులుగా వి. తిరుపతి ఉపాధ్యక్షులుగా పి. రాజశేఖర్, వావిళ్ల రవీందర్ ట్రెసరర్ గా డి.సందీప్ కార్యదర్శులుగా పి.రవీందర్, వి.రవీందర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్.వెంకటేశ్,ఈసీ మెంబెర్స్ గా డి.కిరణ్ ఏం.దేవేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కుమార్, కరుణాకర్ లు మాట్లాడుతూ తోటి ఉద్యోగులు తమ పై పెట్టిన బాధ్యతను,తమ ఎన్నికకు సహకరించిన సహోద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు,ఉద్యోగుల సంక్షేమం కోసం తాము కృషి చేస్తున్నామని అన్నారు. కాగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి తహశీల్దార్ శ్రీనివాస్,డిప్యూటీ తహసీల్దార్ అంజలి రెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామస్వామి,రాజు లు అభినందించారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



రేగొండ, డిసెంబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య): రేగొండ మండలం రూపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వారికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పంచగిరి సుధాకర్, ముడుతనపెల్లి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, మేడిపల్లి అశోక్,కొండా సురేందర్, పన్నాటి శ్రీనివాస్ కనుకుంట్ల దేవేందర్, రూపిరెడ్డి భగవాన్ రెడ్డి,చంద్రారెడ్డి, మేడిపల్లి ప్రభాకర్,రియాజ్, రావుల రమేష్, సరువు రాజు, వేంకటేష్, రావుల రజినీకాంత్, సదాశివచారి,రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ అభ్యర్థులను ప్రకటించిన బిఆర్ఎస్

తాడ్వాయి డిసెంబర్ 03మేజర్ న్యూస్ సూర్య:తాడ్వాయి మండలంలో 18 గ్రామ పంచాయతీలకు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచుల అభ్యర్థుల వివరాలను ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగ జ్యోతి బుధవారం ప్రకటించారు. ఇందులోతాడ్వాయి, కోటేం ప్రవళిక, కామారం ,కోర్నబెల్లి శేషగిరి,లింగాల,పాయం నర్సింగరావు,బంధాల ,నాలి చైతన్య, రంగాపూర్ – ఇర్ప శివప్రసాద్,బీరెల్లి ,జాజ విజయ, కాటాపూర్ – దిడ్డి మోహన్ రావు, దామెర వాయి – వాసం పురుషోత్తం, గంగారం – గౌరబోయిన రాధ,మేడారం – అలం ప్రశాంతి, నార్లాపూర్ – భూక్య శ్రీను, వెంగలాపూర్ – అలౌ కిరణ్,ఊరటం – కొమురం శైలజ, కాల్వ పల్లి – బడే సుభద్ర, బయ్యక్క పేట – చందా సందీప్, తదితరులను ప్రకటించారు వీరందరికీ టిఆర్ఎస్ కార్యకర్తలు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు సమన్వయంతో గెలిపించుకొని తమ చత్త చాటాలని నాగజ్యోతి పిలుపునిచ్చారు. ఆమె వెంట స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

# దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు

### అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్3, మేజర్ న్యూస్ (సూర్య): దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారి సబిత అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులు, అవకాశాలు,సామాజిక బాధ్యతల పై ముఖ్య సందేశాన్ని అందించారు. దివ్యాంగుల జీవన విధానాన్ని మెరుగుపరిచే దిశగా మరిన్ని





సంక్షేమ చర్యలను తీసుకెళ్లేందుకు అధికారి వర్గం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులది అన్నారు. వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని సూచించారు. తదనంతరం జిల్లా కేంద్రం లో నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసి పాల్గొని విజేతలుగా నిలిచిన దివ్యాంగ క్రీడాకారులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇర్కలు, సూపర్వైజర్లు, దివ్యాంగుల అసోసియేషన్స్, సంఘాల నాయకులు, సభ్యులు, పెద్దఎత్తున దివ్యాంగులు, మరియు సిబ్బంది బి. రాజు, ఎం. హరీష్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# జంట సాళ్ళ పద్ధతిలో మొక్కజొన్న సాగు చేయాలి



**వరి నార్లు డిసెంబరు 20వ తేదీ లోపు వేసుకోవాలి**

**సీనియర్ శాస్త్రవేత్త,కోఆర్డినేటర్ డా.ఏ విజయ భాస్కర్**

**పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం**

గీసుగొండ డిసెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య) : మొక్కజొన్న విత్తే రైతులు జంట సాళ్ళ పద్ధతిలో సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని సీనియర్ శాస్త్రవేత్త,కోఆర్డినేటర్ డా.ఏ విజయ భాస్కర్ రైతులకు సూచించారు.తెలంగాణ రైతు విజ్ఞానకేంద్రం,వరంగల్,మొక్కజొన్న పరిశోధన స్థానం హైదరాబాద్ శాస్త్రవేత్తల బృందం గీసుగొండ మండలంలోని వివిధ గ్రామలలో మొక్కజొన్న ,కంది పంటలను సందర్శించారు.ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త ,కోఆర్డినేటర్ డా.ఏ విజయ భాస్కర్ మాట్లాడుతూ యాసంగి మొక్కజొన్న తొలి దశలో ఆశించే కత్తెరపురుగు నివారణకు వేపనూనె (1500 పిపిఎం)5 మి.లీ.ఒక లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని,తీవ్రత ఎక్కువగా ఉంటే క్లోరాంట్రానిలిప్రోల్ గుళికలు ఎకరానికి 4 కిలోలు మొవ్వులో వేసుకోవాలని సూచించారు.మొక్కజొన్న విత్తే రైతులు జంట సాళ్ల పద్ధతిలో సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు.ప్రస్తుతం కంది పంట పూత కాయ దశలో ఉందని,కందిలో ఆశించే మరుక మచ్చల పురుగు నివారణకు ఆసిఫేట్ 1.5 గ్రా లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మిలీ, వేపనూనె (1500ఇఙఝ) 5 మి.లీ .తో పాటు ఒక లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే శనగపచ్చ పురుగు నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి. లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని మరియు ఎకరానికి 4- 6 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.రైతు సోదరులు వరి కొయ్యలను కాల్చకుండా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ను వేసుకుని కలియదున్నాలని సూచించారు.అలాగే వరి నార్లు డిసెంబరు 20 వ తేదీ లోపల వేసుకోవాలని సూచించారు.ఈ బృందంలో శాస్త్రవేత్తలు డా.డి.భద్రు,డా డి.శ్రావణి,డా.బి.వెంకట రాజకుమార్,గీసుగొండ మండల వ్యవసాయ అధికారి పి.హరి ప్రసాద్ బాబు,రైతులు ప్రకాష్,ప్రశాంత్,రవీందర్, రాము,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా శ్రీ హనుమద్ వ్రతం

### ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

భూపాలపల్లి టౌన్ డిసెంబర్ 03, మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయంలో మార్గశిర మాస త్రయోదశి సందర్భంగా బుధవారం శ్రీకృష్ణ మందిర్ భక్తులచే శ్రీ హనుమద్ వ్రతం ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ఉదయం 7 గంటలకు ఆలయం ప్రదక్షిణలతో ప్రారంభించి శ్రీ ఆంజనేయ స్వామి వారి మూలవిరాట్ కు, పరివార దేవతలకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఆ తర్వాత శ్రీమద్భగవద్గీత లోని శ్లోకాలతో హవన యజ్ఞ కార్యక్రమం, హనుమత్ వ్రతము భక్తుల ఆనంద ఉత్సవాల మధ్య ఎంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు తీసుకు న్నారు. ఈ కార్యక్రమానికి సహకరిం చిన దాతలకు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు దేవాలయ కమిటీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మహేష్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నాగపురి సమ్మన్న గౌడ్, మాజీ కౌన్సిలర్ చల్ల రేణుక, చీకటి స్వప్న, ఐలి శారద, బాలాజి, రచ్చ రాజు, మేనం ప్రవీణ్, కోటి, భరత్ కుమార్, సంతోష్, పవన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ల పర్వం షురూ







కన్నాయిగూడెం, డిసెంబర్ 03(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో 3వ విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ బుధవారం రోజున ప్రారంభమయింది. మండల ఎన్నికల అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని 11గ్రామ పంచాయతీలకు మొదటి రోజు కంతనపల్లి గ్రామ పంచాయతీకి 2 మరియు సర్వాయి గ్రామ పంచాయతీకి 2 మరియు తుపాకులగూడెం గ్రామపంచాయతీ కి 1 మరియు లక్ష్మీపురం గ్రామపంచాయతీకి 1 చొప్పున మొత్తం 6గురు నామినేషన్లు వేసినట్లు తెలిపారు. అలాగే మండలంలోని 11గ్రామ పంచాయతీలకు సంబంధించి సర్వాయి 2 మరియు కంతనపల్లి 2 వార్డులకు నామినేషన్లు వేసినట్లు తెలిపారు.



## మండలంలో మూడు పంచాయతీలు కాంగ్రెస్ కైవసం



తాడ్వాయి డిసెంబర్03 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ప్రస్తుతం జరగబోయే 18 గ్రామ పంచాయతీలలో మూడు గ్రామపంచాయతీలను కాంగ్రెస్ పార్టీ తరపున మంత్రి సీతక్క సమక్షంలో ఏకగ్రీవం అయ్యాయి. ఇందులో భాగంగా నర్సాపూర్ యాపకళ, అంకంపల్లి ఇరుప వెంకటేశ్వర్లు,పంబాపూర్ ముక్తి శ్రీనులు ఏకగ్రీవంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఏకగ్రీవం అయిన అభ్యర్థులను మంత్రి సీతక్క శాలువలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, తాడ్వాయి మండల కమిటీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్, మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అరెం లచ్చు పటేల్, పాక సాంబయ్య,పులి సంపత్,బత్తిని రాజు ,కల్తీ రమేష్,ఇరుప సునీల్, చర్ప రవీందర్,పాయం కోటేశ్వరరావు, నార్లాపూర్ ,మేడారం, ఊరటం కాటాపూర్, నర్సాపూర్ ,అంకంపల్లి, పంబపూర్ తదితర గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక బాధతో మహిళ ఆత్మహత్య

గీసుగొండ డిసెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): మానసిక వ్యాధితో బాధపడుతూ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని బాలయ్య పల్లి గ్రామంలో జరిగింది. సంఘటనకు సంబంధించి గీసుగొండ సీఐ విశ్వేశ్వర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..రాగిరి సదాలక్ష్మి(59) గత కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతూ ఉండేదని తన తండ్రి చనిపోయిన నాటి నుండి నేటి వరకు ఆరోగ్య సమస్యలతో పాటు మానసిక బాధలతో జీవితం మీద విరక్తి చెంది మంగళవారం రోజు ఇంటి నుండి బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని ఏదైనా బంధువుల ఇంటికి వెళ్ళి ఉంటుందని అనుకున్నాం.కానీ ఎక్కడ వెతికిన ఆచూకీ లభించకపోవడంతో చుట్టుపక్కల వెతుకగా ఉదయం తన తల్లి సదాలక్ష్మి ఇంటి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో పడి చనిపోయిందని,నా తల్లి మృతి పట్ల ఎలాంటి అనుమానం లేదని మృతురాలి కుమారుడు లింగమూర్తి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విశ్వేశ్వర్ తెలిపారు.

# అంగవైకల్యం గల విద్యార్థులు అన్ని రంగాలలో ముందు ఉండాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి

తాడ్వాయి డిసెంబర్ 03మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న అంగవైకల్యం గల ల విద్యార్థులు విద్యతో పాటు ఆటలు, పాటలు, చిత్రలేఖనం తదితర రంగాలలో నైపుణ్యత పెంపొందించుకొని ముందుండాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి కోరారు.బుధవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఇందిరానగర్ లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని తాడ్వాయి మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక ఆర్థిక ,సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని తెలిపారు.విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగపరుచుకొని అన్ని రంగాలలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని ముందుండాలని ప్రోత్సహించారు.ప్రస్తుతం అంగవైకల్యం గల విద్యార్థులకు ఉపకార వేతనాలతో పాటు ఉపకరణాలు అందిస్తున్నారని తెలిపారు.అందరితో పాటు సమాన అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు మనోధైర్యం కోల్పోకుండా అన్ని రంగాలలో ముందుండాలని సూచించారు.మొదట విద్యార్థులు నృత్య ప్రదర్శన తో పాటు ఆటలు ,పాటలు పాడారు.ఇందులో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు రాజు,సాంబయ్య ములుగు జిల్లా



దివ్యాంగ ఉద్యోగ సంఘం నాయకులు గడ్డం శ్రీనివాస్, ఐ ఆర్ పి లు సుమ, శ్రీదేవి ,జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయురాలు రేణుక ,ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది మృతి పట్ల బార్ సంతాపం



వరంగల్ లీగల్ డిసెంబర్3 మేజర్ న్యూస్ (సూర్య)ఇటీవల మృతి చెందిన వరంగల్ కు చెందిన న్యాయవాది ఎన్.యాదగిరి మృతి పట్ల వరంగల్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సంతాప సభలో వారి కుటుంబ సభ్యులకుప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు వలుస సుధీర్, దండపంతుల రమాకాంత్ సహ బార్ కార్యవర్గం, పలువురు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ఎంపీడీఓ



కాటారం, డిసెంబర్ 03, మేజర్ సూర్య న్యూస్: నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగని వద్దని ఎంపీడీవో అడ్డూరి బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో వేసే నామినేషన్ల ప్రక్రియను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్ల పత్రాలను వెంటనే స్కానింగ్ చేసి టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని, సాయంత్రం ఐదు గంటల లోపు వచ్చిన వారికే నామినేషన్లు వేసేందుకు అనుమతించాలని అధికారులకు సూచించారు. ఎంపీడీవో వెంట ఎంపీ ఓ వీరస్వామి, ఆర్ ఐ వెంకన్న, పంచాయతీ కార్యదర్శిలు తదితరులు ఉన్నారు...

## కుక్కలు వెంటపడటంతో అదుపుతప్పిన బైక్ మోరీలో పడి యువకుడు మృతి



గీసుగొండ డిసెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): డ్యూటీ ముగించుకొని బైక్ పై ఇంటికి వెళుతున్న క్రమంలో అర్ధరాత్రి కుక్కలు వెంటపడటంతో బైక్ అదుపు తప్పి మోరీలో పడటంతో యువకుడు మృతి చెందిన ఘటన మచ్చాపురం వద్ద చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి సిఐ విశ్వేశ్వర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మచ్చాపురం నుండి ఎలుకుర్తి వెళ్ళే దారిలో ఆడపు శివకుమార్(24 )ఒక ప్రైవేటు ఉద్యోగం చేస్తూన్నాడు అదే క్రమంలో 2వ తేదీన టీఎస్ 24 ఈ1307 నెంబర్ గల బైక్ పైన హన్మకొండకు బయలుదేరి వెళ్ళి ఉద్యోగం ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో అర్ధరాత్రి మచ్చాపూర్ గ్రామం నుండి ఎలకుర్తి దారిలో ద్విచక్ర వాహనం వెనుక వీధి కుక్కలు వెంటపడటంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న మట్టి దిబ్బను ఢీ కొట్టి రోడ్డు పక్కన మురికి కాలువలో పడి తలకు బలమైన గాయాలు కావడంతో తన తమ్ముడు శివకుమార్ సంఘటన స్థలంలోనే మరణించాడని ప్రత్యక్ష సాక్షి గమనించి ఇచ్చిన సమాచారం మేరకు ప్రమాద స్థలానికి వెళ్లి తన తమ్ముడిని చూసుకొని తన తమ్ముడు మరణించినట్లు సోదరుడు నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విశ్వేశ్వర్ తెలిపారు.

# కన్నాయిగూడెం ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్య ధోరణి


### పాము కాటు ఘటన తర్వాత కూడా మారని వైద్య సేవలు

### అత్యవసర సమయంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి

### జిల్లా యంత్రాంగం చర్యలు ఉపక్రమించేనా...?

కన్నాయిగూడెం, డిసెంబర్ 3,(మేజర్ న్యూస్ సూర్య): ఆసుపత్రి పరిస్థితులు ప్రజల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. పాము కాటు కారణంగా ఇటీవల ఓ బాలుడు మృతి చెందిన ఘటనలో ఆసుపత్రిలో వైద్యుడు లేకపోవడం, పాము కాటుకి విరుగుడు ఇంజక్షన్ అందుబాటులో లేకపోవడం ఆరోగ్య శాఖ నిర్లక్ష్యాన్ని బట్టబయలు చేసింది. విమర్శల నేపథ్యంలో సంబంధిత డాక్టర్ ను బదిలీ చేసి జిల్లా యంత్రాంగం చేతులు దులుపుకుందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.ఆసుపత్రి సేవల్లో ఎలాంటి మార్పు లేకపోవడం





ప్రజలను మరింత నిరాశకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలోనే బుధవారం ఉదయం తీవ్ర అనారోగ్యంతో ఉన్న గూర్రేవుల గ్రామానికి చెందిన ధర్మయ్యను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకురాగా అక్కడ డాక్టర్, సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ఖాళీ గదులే దర్శనమిచ్చాయి.అత్యవసర సమయాల్లో కూడా వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో కుటుంబం తప్పనిసరిగా 40 కి.మీ దూరంలోని ఏటూరునాగారం 108 వాహనంలో తరలించడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైద్యసిబ్బంది అందుబాటులో లేకపోవడం అత్యవసర ఔషధాల కొరత, పర్యవేక్షణ లోపం కారణంగా గ్రామీణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగలు సమయంలో కూడా ఆసుపత్రిలో స్టాఫ్ కనిపించకపోవడం ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో అనిశ్చితిని పెంచుతోంది. వెంటనే డాక్టర్లు, సిబ్బంది నియామకం చేయాలని, 24 గంటల వైద్య సేవలను పునరుద్ధరించాలని, అత్యవసర మందులను శాశ్వతంగా



అందుబాటులో ఉంచాలని గ్రామస్థులు ఆరోగ్య శాఖను కోరుతున్నారు. భవనం ఉండటం కాదు... సేవలు అందుబాటులో ఉండాలే గానీ ప్రజల ప్రాణాలు కాపాడబడవు‘ అంటూ ప్రశ్నిస్తున్నారు.

**విధుల్లో నిర్లక్ష్యం వైద్య సిబ్బంది**

ఏజెన్సీ ప్రాంతం అయినటువంటి కన్నాయిగూడెం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం లేదని పలుమార్లు బహిర్గటం అయినా కూడా చర్యలు తీసుకోవడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి.రాత్రి సమయంలో డ్యూటీ చేసిన సిబ్బంది ఉదయం ఇతరులు (రిలీవర్ ) రాకుండానే విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నట్టు సమాచారం. వైద్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం చేస్తున్న విషయం జిల్లా వైద్యాధికారి తెలిసినా కూడా సిబ్బంది పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి.

**సిబ్బంది లేక ఇబ్బందులు**
**వైద్యాధికారి అల్లి మధుకర్**



కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గతంలో పనిచేసిన వైద్య సిబ్బంది డిప్యుటేషన్ పై ఇతర ప్రాంతాలకు వెళ్లడం జరిగింది. పాత వారి స్థానంలో కొత్త వాళ్ళు రాకపోవడంతో ఉన్న 2నర్సులు ఇబ్బందులు పడటం జరుగుతుంది.సిబ్బంది కొరతపై జిల్లా అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. త్వరలోనే సిబ్బందిని సమకూర్చడం జరుగుతుందన్నారు.

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**
**జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు**

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయి. బుధవారం రోజున జరిగిన ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటాం.

# దివ్యాంగుల క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేత

చిట్యాల, డిసెంబర్ 03 మేజర్ న్యూస్: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని భవిత కేంద్రం లో బుధవారం వేడకలను ఘనంగా నిర్వహించారు. భవిత సెంటర్ ఇంక్లూ జివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ సంద మహేందర్ ఆధ్వర్యం లో నిర్వహించిన పోటీలకు మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి పాల్గొని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగులు పట్ల ప్రేమ, అనురాగం, శ్రద్ధ, ప్రోత్సాహం ఉంచాలని అన్నారు. విద్యార్థులు అవయవ లోపాన్ని మరచి, స్వశక్తితో గర్వంగా జీవించేందుకు ప్రయత్నించాలన్నారు. వివిధ వైకల్యాలు గల దివ్యాంగుల పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు ఎంఈఓ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఇంచార్జ్ ప్రధానోపా ధ్యాయులు బొమ్మ రాజమౌళి, బండారి సదయ్య, కేర్ టేకర్, కళావతి, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# దివ్యాంగుడైన స్టీఫెన్ విలియం హాకింగ్ ను ఆదర్శంగా తీసుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

## - మండల విద్యాశాఖ అధికారి రాందాస్
## - ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



నెల్లికుదురు డిసెంబర్ 3మేజర్ న్యూస్(సూర్య) దివ్యాంగుడైన సైదాంతిక శాస్త్రవేత్తస్టీఫెన్ విలియం హాకింగ్ ను ఆదర్శంగా తీసుకుని సమాజంలో దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకుసాగి అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూదివ్యాంగులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా ఉన్నత స్థానంలో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ విలియం హాకింగ్ దివ్యాంగుడై వీల్ చేరికే పరిమితమైనప్పటికీ ఎన్నో పరిశోధనలు చేసిన మహోన్నత వ్యక్తి అని ఆయన్ని ఆదర్శంగా తీసుకొని దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలనితెలిపారు. అనంతరం దివ్యాంగులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఉపేందర్, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల ఉపాధ్యాయుడుసిహెచ్ ప్రవీణ్,ఐఇఆర్పిపెరుమాండ్ల యాకయ్య, మండల ఎం ఐఎస్ కోఆర్డినేటర్ మస్కపురి సుధాకర్, సిఆర్పిలు బొడ్డు వీరస్వామి, బైరు కవిత, జంపాల కవిత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

## - గతంలో గ్రామం కోసం ఎంతో చేశాం
## దంతాలపల్లి సర్పంచ్ అభ్యర్థి ఎల్లు శ్రీనివాస్ రెడ్డి



దంతాలపల్లి,డిసెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, గతంలో గ్రామం కోసం ఎంతో చేశామని జనరల్ స్థానంలో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా అని సర్పంచ్ అభ్యర్థి ఎల్లు శ్రీనివాసరెడ్డి అన్నారు.బుదవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో మా తండ్రి ఎల్లు చిన్న వీరారెడ్డి గ్రామంలో విద్యుత్ సబ్ స్టెయిన్,బస్టాండ్,పాఠశాల,ఎస్సీ కాలనీకి భూదానం చేశాడు.తను పుట్టిన ఊరును అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో తాను ఉన్నంతకాలం కృషి చేశాడని, వీరారెడ్డి వారసునిగా దంతాలపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి సర్పంచ్ బరిలో ఉన్నానని, ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.కార్యక్రమంలో సీతారాం రెడ్డి,బిక్షం రెడ్డి, సతీష్ రెడ్డి,కొరిపల్లి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ కు ఎంపికైన సెయింట్ థెరిస్సా విద్యార్థి



ఆత్మకూరు డిసెంబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రస్థాయిలో అండర్ 14 క్రికెట్ పోటీలకు ఆత్మకూరు మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా పాఠశాల నుండి 8వ తరగతి చదువుతున్న వేల్పుల లెనిన్ తేజ ఎంపికయ్యారని బుధవారం ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జాయిస్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రోస్ మేరీ ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయికి ఎంపికైన లెనిన్ తేజాను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సెయింట్ తెరిస్సా పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు ఆటలలో ప్రావీణ్యం పొందేందుకు నిష్ణాతులైన ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లను నియమించామని తద్వారా అన్ని విధములైన ఆటలలో ప్రతిభ కనబరిచే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి పాటుపడతాం

## - కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు దుండి సంధ్య,కొత్త యాకయ్య గౌడ్





దంతాలపల్లి,డిసెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామాల అభివృద్ధికి పాటు పడతామని నిదానపురం, ఆగ పేట గ్రామాల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు దుండి సంధ్య, కొత్త యాకయ్య గౌడ్ లు అన్నారు.బుధవారం వారు మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆశీర్వాదంతో సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో దిగుతున్నామని, గ్రామాల్లో ఇప్పటికే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని,రాబోవు రోజుల్లో అంతర్గత సీసీ రోడ్లు, ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన ఇంటికి తీసుకువచ్చి ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తామని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను, నాయకులను, కార్యకర్తలను కోరారు.

# గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

## - గతంలో గ్రామం కోసం ఎంతో చేశాం
## - కొడకండ్ల,సర్పంచ్ అభ్యర్థి మసురంవారి కుటుంబం



కొడకండ్ల,డిసెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య): కొడకండ్ల, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని, గతంలో గ్రామం ఉపసర్పంచ్ చేసిన అనుభవం ఎంతోఉంది. ఊరికి గతంలో మా వంతుగా చేశామని జనరల్ స్థానంలో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా అని సర్పంచ్ అభ్యర్థి మసురం కుటుంబం అన్నారు.బుదవారం ఆయన స్వగృహంలో మాజీ మంత్రి దయాకర్ రావు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మా నాన్న పసరం వెంకటనారాయణ గ్రామంలోఅభివృద్ధి చేశాడు.తను పుట్టిన ఊరును అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో తాను ఉన్నంతకాలం కృషి చేశాడని, వెంకటనారాయణ కోడలుకొడకండ్ల గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి సర్పంచ్ బరిలో ఉన్నానని, ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.కార్యక్రమంలో తన పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, గాంధీ నాయక్, మాజీ ఎంపీపీజ్యోతి,ఎండి ఆసిఫ్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



లింగాలఘణపూర్ డిసెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య) : సిరిపురం గ్రామంలో బండ కేతమ్మ గారు స్వర్గస్తులైనారని తెలిసి సిరిపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతీ తెలియజేస్తూ నివాళులు అర్పించిన మండల పార్టీ అధ్యక్షులు బసవగాని శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బసవగాని బాల మల్లేష్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బొమ్మెర్ల నాగులు,జీడికల్ దేవస్థానం మాజీ చైర్మన్ స్థానిక మధు, జిల్లెల్ల భాస్కర్, బండ అశోక్, సంజన ఆంజనేయులు, బర్ల రాజు ,ముటకూరు మల్లేష్, ఎంద్ర ప్రకాష్, ఎంద్రు శివలింగం, కల్లెం సంజీవులు, బర్ల శీను, బర్ల అశోక్ బందెల ప్రశాంత్, కంతి మహేందర్ , బసగాని విట్టల్ , చిటకూరు ప్రేమ్ కుమార్,కార్యకర్తలు కలిసి వారి కుమారులను పరామర్శించడం జరగింది.

# మలి దశ ఉద్యమానికి ఊపిరి పోసిన వీరుడు శ్రీకాంతాచారి

## - బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల డిసెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): మలి దశ ఉద్యమానికి ఊపిరి పోసిన వీరుడు శ్రీకాంతాచారి అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి అన్నారు. బుధవారం శ్రీకాంతాచారి వర్ధంతిని పురస్కరించుకుని దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి గ్రామ బస్టాండ్ ఆవరణలో గల శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ గొల్లపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తీగల పరుశరాములు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పల్లా సుందర్ రాంరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీకాంతాచారి గ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. మలిదశ ఉద్యమంలో తెలంగాణ పోరాటంలో అమరుడైన శ్రీకాంతాచారి మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం చాలా గర్వకారణమని తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని సహకారం చేయడానికి తన శరీరాన్ని ఒక సమిధలా చేసి ఆత్మార్పణం చేసిన కాసోజు శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చిలకల నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంతాచారి నాన్నమ్మ కాసోజు గోవిందమ్మ బాబాయ్ కాసోజు శ్రీనివాస్ బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి మాజీ ఏఎంసీ డైరెక్టర్ కూతాటి నర్సింహా మండల అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు నాయకులు తీగల సత్యనారాయణ జక్కి యాదయ్య జక్కి అంజయ్య రామగిరి ఉపేంద్ర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ సర్పంచ్‌గా కేతిరి లక్ష్మారెడ్డి ఏకగ్రీవం



భీమదేవరపల్లి, డిసెంబర్ 03(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గాంధీనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఖరారైంది. ఈసారి సర్పంచ్ స్థానం అన్ రిజర్వ్డ్ (జనరల్) గా కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకన్న, తాళ్లపల్లి రవీందర్, తాళ్లపల్లి దయాకర్ నలుగురు అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. బుధవారం జరిగిన నామినేషన్‌ల ఉపసంహరణలో ముగ్గురు తమ నామినేషన్లు వెనక్కి తీసుకోవడంతో కేతిరి లక్ష్మారెడ్డి ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు.

# విద్యను అభ్యసించి ఉన్నత శిఖరం ఎదగాలి

## - అక్కల రమేష్ ఎం ఐ ఎస్ ఆఫీసర్




సంగెం డిసెంబర్ 03( మేజర్ న్యూస్ సూర్య) : విద్యా నుఅభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలి అక్కల రమేష్ అన్నారు బుధవారం రోజు సంగెం మండలంలోని గవిచర్ల మోడల్ స్కూల్ ఆవరణంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం పి యు మేనేజర్ ఆయేషా నిర్వహణలో గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారి సహకారంతో10 వ తరగతి విద్యార్థులకు 75 పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగినది. అనంతరం రమేష్ మాట్లాడుతూ.... విద్యార్థుల దశ చాలా కీలకమైనది విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను ఎదగాలని విద్యార్థులు బాల కార్మికుడి ఉండకూడదని బాలలు 14 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలలో ఉన్నటువంటి పిల్లలు ప్రమాదకరమైనటువంటి పనులైన యంత్రాల దగ్గర ,అధిక బరువు మోయకూడదు పదునైన పనిముట్ల తో పనులు చేయరాదని సూచించారు. అంతేకాకుండా వ్యవసాయ రంగంలో తల్లిదండ్రులు దిగుబడి సాధించడం కొరకై రసాయన ఎరువులు, పురుగు మందులు వాడడం వల్ల పర్యావరణానికి వీణశనానికి గురవుతుంది. కావున విద్యార్థులు అందరూ కూడా తమ తమ తల్లిదండ్రులకు ఈ పర్యావరణ కాపాడే ఉద్దేశంతో సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించి నాణ్యమైన దిగుబడుల ను సాధించే విధంగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే బాధ్యత విద్యార్థులకు ఉందని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ప్రసన్న లక్ష్మి, ఇంచార్జ్ విజేందర్ రెడ్డి ఉపాధ్యాయుల బృం దం ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది నాగరాజు, స్వరూప ,జ్యోతి, భవాని, విద్యార్థినీ, విద్యార్థులుపాల్గొన్నారు

# కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన పడమటింటి దుర్గరాజు



దేవరుప్పుల డిసెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన పడమటింటి దుర్గరాజు కాంగ్రెస్ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలోకి చేరాడు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి బీజేపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. నూతనంగా బీజేపీ పార్టీలోకి చేరిన దుర్గరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితుడినై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మీద అభిమానంతో బీజేపీలో చేరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింత సృజన్ కుమార్ ముఖ్య నాయకులు కాసాని సత్తయ్య మూడ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలన

## - నామినేషన్లు సజావుగా జరిగేలా చూడాలి

## - ఎలక్షన్ అబ్జర్వర్స్ ఐఎఫ్ఎస్ రవికిరణ్







కొడకండ్ల,డిసెంబర్ 3 మేజర్ న్యూస్(సూర్య) : కొడకండ్ల,మండలంలో గ్రామ పంచాయతీ నామినేషన్ల పర్వాన్ని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు ఐఎఫ్ఎస్ రవి కిరణ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని నామినేషన్ కేంద్రాలు గ్రామ పంచాయతీలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి,క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.నామినేషన్ పత్రాలు స్వీకరిస్తున్న తీరును బ్యాలెట్ బాక్సుల గదులను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియ జరుగుతోందా అని ఎంపిడిఓ నాగ శేషాద్రినీ పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. హెల్ప్ డెస్క్ ను కూడా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల తాహశీల్దార్ కోలా చంద్రమోహన్,ఎంపిడిఓ నాగ శేషాద్రి, పంచాయతీ సెక్రటరీ మహేష్, ఐక్యతండ కార్యదర్శి విద్యాసాగర్, జీబి తండా కార్యదర్శి, కడగుట్ట తండా కార్యదర్శి పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

## - సీనియర్ సివిల్ జడ్జి సుచరిత







జనగామ జిల్లా సూర్య ప్రతినిధి డిసెంబర్ 3 మేజర్ న్యూస్ : జనగామలోని భవిత స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి సుచరిత మాట్లాడుతూ అంగవైకల్యం లోపం కాదు మనసులో ఉన్న సంకల్పం, పట్టుదల, ప్రతిభ ముందు ఏదీ అడ్డుకాదు. మీలో దాగి ఉన్న సామర్థ్యాలను వెలికితీసి జీవితంలో ఎన్నో విజయాలు సాధించాలి" అని ప్రేరణాత్మక సందేశం అందించారు. అలాగే భరోసా సెంటర్ సిబ్బంది ప్రస్తుత పరిస్థితుల్లో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావిస్తూ తల్లిదండ్రులు పిల్లలను అర్థంచేసుకుని మరింత జాగ్రత్తగా ఉండాలి, కష్టాలను ఎదుర్కొనే ధైర్యాన్ని వారిలో పెంపొందించాలి, పిల్లలను ప్రోత్సహిస్తూ ముందుకు నడిపించాలని సూచించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఇన్‌చార్జ్ సుచరిత, జూనియర్ సివిల్ జడ్జి శశి, ఏడి సత్యనారాయణ మూర్తి , ఎంఈఓ శంకర్ రెడ్డి, భరోసా సెంటర్ లీగల్ అడ్వైసర్ దయామణి, కోఆర్డినేటర్ సుధా, డీఎల్ఎస్ఏ డిఫెన్స్ కౌన్సిల్ రవీందర్, ఎంపిపీఎస్ హెడ్ మాస్టర్ రాములు అలాగే స్కూల్ సిబ్బంది, ఐరప్ స్పెషల్ ఎడ్యుకేటర్స్ శోభారాణి మరియు మాన్విత, తదితరులు పాల్గొన్నారు.

# కటాక్షపూర్ గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి ఎండి షబానా

## - రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలే కాంగ్రెస్ సర్పంచులను గెలిపిస్తాయి


## - ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్



ఆత్మకూరు డిసెంబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎండి షబానా అబ్దుల్ గఫూర్ ను కాంగ్రెస్ అభ్యర్థిగా బలపరిచినట్లు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ విలేకరులతో తెలిపారు. ఈ సందర్భంలో కమలాపురం రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసిలు కక్కెర్ల రాధిక రాజు, అంబటి రాజస్వామి ,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, మండల సమన్వయ సభ్యులు ఎనకాతల రవీందర్, మాజీ సర్పంచులు షేక్ ఇమామ్, మండల నాయకులు ఎండి అబ్దుల్ గఫూర్ ,బొద్దుల స్వామి, రాజన్న, రాజు రవి, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సర్పంచ్ పదవి ఒక అప్పుల ఊబి...!

**- ఖద్దరు చొక్కా వెనుక.. కన్నీటి గాథ...!**
**- రాజకీయాల మోజులో జీవితాలు అతలాకుతలం...!**




బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ,డిసెంబర్ 3.గ్రామపంచాయతి ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత కీలకమైనవిగా పరిగణిస్తారు.గ్రామాల్లో సర్పంచ్ ఎన్ని కలు మామూలు పోటీలు కావు.ఇది కేవలం అధికార పదవి కాదు మొత్తం గ్రామాన్ని నడిపించే బాధ్యత.అందుకే సర్పంచ్ బరిలోకి దిగేవారు ముందే జాగ్రత్తగా ఆలోచించాలి.గెలవడం ఒక్కటే లక్ష్యమైతే తర్వాత ఎదురయ్యే ఒత్తిడులు,అభివృద్ధి కష్టాలు భరించడం కష్టం.

అభివృద్ధి చేసి.. అప్పుల ఊబిలో చిక్కి..

గతంలో ఎన్నో గ్రామాల్లో సర్పంచులు తమ సొంత డబ్బులతో పెట్టుబడి పెట్టి రోడ్లు వేశారు, లైట్లు పెట్టించారు, కాలు వలు, భవనాలు నిర్మించారు.బిల్లులు రాక అప్పులు పేరుకుపోయి ఇబ్బందులు పడిన సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయి.ఒక్కో సర్పంచ్ సుమారు 15 నుంచి 20 లక్షల వరకు సొంతంగా ఖర్చు చేసిన ఉదాహరణలు ఉన్నాయి.కొన్ని చోట్ల ఈ అప్పుల భారం భరించలేక, ఆత్మహత్యకు దిగిన ఘటనలు కూడా నమోదయ్యాయి.ఈ పరిణామాలు సర్పంచ్ బాధ్యతల భారాన్ని,ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న జాప్యాన్ని అద్దం పడుతున్నాయి.

అభ్యర్థులు ఓటుకు నోటు ఇవ్వడం మానుకోండి.. సర్పంచ్ అభ్యర్థులు గెలవడం కోసం ఓటర్లకు డబ్బులు,మద్యం,కానుకలు పంచే అలవాటుకు రాజకీయ నాయకులే బీజం వేశారు.దీనివల్ల నిజాయితీ, విలువలు ఉన్న వ్యక్తులు ఎన్నికల్లో నిలబడలేకపోతున్నారు. సర్పంచ్ బరిలో నిలిచే ప్రతి ఒక్కరూ ఈ విషవలయం నుంచి బయటప డాలని,అభ్యర్థులు బహిరంగంగా నేను డబ్బులు ఇవ్వను.ఓట్లు కొనను. స్వచ్ఛందంగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను అని ప్రజలకు హామీ ఇవ్వాలి.ప్రజల అభిమానాన్ని గెలుచుకుని, అందరినీ సమానత్వంతో చూస్తానని, అందుబాటులో ఉంటానని భరోసా ఇవ్వాలి.ప్రస్తుత ఈ ఎన్నికల విధానంలో ఈ మార్పు రావాల్సిన ఆవశ్యకత ఉంది.

ఓటు అమ్ముకుంటే ప్రశ్నించే హక్కు కోల్పోతారు.. ఓటర్లు కూడా ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కు విలువను గుర్తించాలి.నోటుకు, మందు బాటిళ్లకు, బిర్యానీలకు మీ ఓట్లను అమ్ముకుంటే, ప్రశ్నించే హక్కును మీరే కోల్పోతారని ప్రజలు గ్రహించాలి.డబ్బులు తీసుకోకుండా ఓటు వేస్తే...గ్రామంలో ఏదైనా సమస్య వస్తే,ఈ సమస్యను ఎందుకు పరిష్కారం చేస్తలేవని గట్టిగా నిలదీసే హక్కు మీకు ఉంటుంది.ప్రజలు డబ్బులు తీసుకోము అని ప్రతిజ్ఞ పూని,డబ్బులివ్వని మంచి వ్యక్తులను ఎన్నుకుంటేనే గ్రామంలో నిజమైన మార్పు సాధ్యమవుతుంది.పదవి ఒకరిది.... పెత్తనం మరొకరిది...ఎన్ని చట్టాలు వచ్చినా, గ్రామాల్లో ఇంకా పెత్తందారీ కులాలదే రాజ్యం. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వారు సర్పంచ్ అయితే, తెర వెనుక నుండి పెత్తందారులు నడిపిస్తున్నారు.ఇక మహిళలు సర్పంచులు అయితే వారి భర్తలే అధికారం చెలాయిస్తున్నారు. నామమాత్రపు సర్పంచ్లతో గ్రామ స్వరాజ్యం కల ఎలా సాకారమవుతుంది..? 2025 సర్పంచ్ ఎన్నికలు మార్పుకు నాంది కావాలి.ఈ సారి గ్రామాల్లోని యువతీ, యువకులు, మహిళలు అందరూ ఆలో చించి ఓటు వేయాల్సిన అవసరం ఉంది. మన అభ్యర్థి.. విలువలు ఉన్న వాడా.. చదువుకున్నావాడా..? అభివృద్ధి చేసే సామర్థ్యం ఉన్నదా.? అనే ప్రశ్నలు వేసుకోవాలి.సరైన వ్యక్తిని ఎన్నుకోవాలి.గ్రామాల్లో మంచి నాయకులు ఎదిగితేనే జిల్లా,రాష్ట్ర, దేశానికి మంచి నాయకులు వస్తారు. ఈ ఎన్నికలు మార్పుకు నాంది పలకాలి.

# హిందూ దేవుళ్లను రేవంత్ రెడ్డి అవమానపరిచారు

## పట్టణ అధ్యక్షులు అనిల్ గౌడ్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి డిసెంబర్ 03 మేజర్ న్యూస్): హిందువులంటే కాంగ్రెస్కు ధ్వేషమని మరోసారి రేవంత్ రెడ్డి మాటల్లో రుజువు అయింది.సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లను అవమానపరచడం ముమ్మాటికి తప్పు దీనికి తగిన శాస్తి రేవంత్ త్వరలోనే అనుభవిస్తాడు బిజెపి జనగామ పార్టీ పట్టణ అధ్యక్షులు అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధనకార్యదర్శి తోకల ఉమరణి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాను.కాంగ్రెస్ ఎమ్ఐఎం పార్టీకి మోకరిల్లింది.తమది ముస్లిం పార్టీ అని రేవంత్ రెడ్డి అన్నారు అది నిజమే బిఆర్ఎస్ పార్టీ కూడా గతం లో హిందుగాళ్లు బొందు గాళ్లు అని హిందువులను కించపరిచింది కానీ బిజెపి ఇతర మతాలను కించపరచలేదు హిందువులు ఈ అవమానాన్ని బరిస్తూనే ఉంటారా లేక ఒక్కటవుతారా మనం ఇలా ఊరుకుంటే వీళ్ళు హిందువులను ఇలాగే కించపరుస్తూ అవమానిస్తూ అధికార మధంతో చెలరేగి పోతు వుంటారు త్వరలోనే తగిన బుద్ధి చెప్తాం.త్వరలో నే హిందువులకు రేవంత్ క్షమాపణ చెప్పాలి చెప్పనియెడల రాష్ట్రమంతా హిందువులతో నిరసన కార్యక్రమం చేయాల్సి వస్తుంది రాష్ట్ర నాయకులు శివ రాజ్ యాదవ్ జిల్లా ఉపాధక్షులు దేవా రాయ ఎల్లయ్య డిఆర్ శశిధర్ పట్టణ ప్రధాన కార్యదర్శి హరీష్ జగదీష్ జిల్లా కార్యదర్శి రవిరాజా పట్టణ ఉపధ్యక్షులు బింగి రమేష్ మురళి గౌడ్ ఓబీసీ టౌన్ అధ్యక్షులు అశోక్ సురోజు హరీ బీజేవైఎం క్రాంతి రాజు రఫ్తార్ సింగ్ పాల్గొన్నారు.





## భీమదేవరపల్లి భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం




భీమదేవరపల్లి, డిసెంబర్ 03 (మేజర్ న్యూస్ సూర్య): ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో సమగ్ర శిక్ష హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. దివ్యాంగ పిల్లల కోసం వివిధ ఆటల పోటీలను నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో వీరేశం మాట్లాడుతూ, దివ్యాంగుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల భవిష్యత్తు మెరుగుపడేందుకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఎంఈఓ సునీత రాణి మాట్లాడుతూ, దివ్యాంగ పిల్లలు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. దివ్యాంగులకు సేవ చేయడం అంటే భగవంతునికి సేవ చేసినట్టేనని అభిప్రాయపడ్డారు. సమగ్ర శిక్ష ద్వారా అందిస్తున్న ప్రత్యేక విద్య, ఫిజియోథెరపీ, రవాణా బత్యం, బడికి తోడు బత్యం, ఉపకార వేతనాలు, ఉచిత ఉపకరణాలు వంటి సౌకర్యాలను వివరించారు. ఆటల పోటీల్లో విజయం సాధించిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రీధర్, రఘుబాబు, ఉపాధ్యాయిని సౌందర్య, ఎంఆర్సి సిబ్బంది మహేందర్, శ్రీకాంత్, సదక్క, భాస్కర్తో పాటు దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లోకి చేరిక

**- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన పెద్ది**



చెన్నారావుపేట డిసెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య. చెన్నారావు మండలం అక్కల్ చెడ గ్రామం రామ్ సింగ్ తండా మాజీ వార్డు మెంబర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భూక్య రవి.కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం. చెన్నారావుపేట మాజీ ఎంపీపీ జక్కా అశోక్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారిని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్, మండల పార్టీ నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,ఇతర నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్లో చేరిక



నడికుడ డిసెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య నడికూడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పద్మ - ఐలోని కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నడికూడ మండలం మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి వారికి గులాబీ కండువా కప్పి ఇనుగాల పద్మ ఐలోని, ఇనుగాల సదానందం , గజ్జి చిరంజీవి ను పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నడికుడి మండల మాజీ వైస్ ఎంపీపీ టిఆర్ఎస్ నాయకులు చందా కుమారస్వామి మాట్లాడుతూ “ప్రాంత అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీనే సరైన వేదిక.చల్లా ధర్మారెడ్డి గారి నాయకత్వం మమ్మల్ని ఆకట్టుకుంది” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నేతలు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# జనగామలో శ్రీకాంతా చారి 16వ వర్ధంతి

## - మహిళా అధ్యక్షురాలు గంగాభవాని





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి డిసెంబర్ 03 మేజర్ న్యూస్): తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సంధర్భంగా జనగామ జిల్లా కేంద్రం చౌరస్తాలో బిసి జెఏసి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.మహిళా అధ్యక్షురాలు గంగాభవాని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెఏసి కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ శ్రీకాంతాచారి త్యాగానికి తెలంగాణ సిద్దించి దశాబ్ది దాటినా సరియైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేసారు. అమరుల బలిదానాల మీద స్వరాష్ట్రం ఏర్పడి ప్రభుత్వాలు మారాయి కానీ అమరుల కుటుంబాలకు న్యాయం జరగలేదు, శ్రీకాంతాచారి పేరును ఏ నిర్మాణానికి కానీ సంస్థకు గానీ ప్రభుత్వం నామకరనం చేయకపోవడం బాదాకరం అన్నారు. కవులు కళాకారుల జెఏసి ప్రతినిధి అయిలా సోమనర్సింహాచారి మాట్లాడుతూ శ్రీకాంతాచారి జయంతి వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా చేపట్టి ఏదేని యూనివర్సిటీకి శ్రీకాంతాచారి పేరు పెట్టి, అన్ని జిల్లా కేంద్రాలలోని కలెక్టరేట్ లలో జయశంకర్ సార్ శ్రీకాంతాచారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. నారోజు రామేశ్వరాచారి మాట్లాడుతూ శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ గారికి ప్రభుత్వంలో కేబినెట్ హెూదా కల్పించి ప్రాదాన్యతకలిగిన నామినేటెడ్ పదవి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమనాయకులు వలబోజు చక్రపాణి,చెల్లోజు నవీన్,సోమేస్వర్, అభి, చెన్నోజు ఆంజనేయులు, కృష్ణ,కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ డీసీసీ అధ్యక్ష పదవి నియామకపత్రం అందుకున్న శ్రీమతి ధన్వంతి లకావత్



జనగామ టౌన్ డిసెంబర్ 3మేజర్ న్యూస్ సూర్య : జనగామ టౌన్. గాంధీ భవన్ లో జరిగిన పార్టీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ చేతుల మీదుగా జనగామ జిల్లా నూతన డిసిసి అధ్యక్షురాలుగా నియామక పత్రాన్ని అందుకున్న శ్రీమతి ధన్వంతి లకావత్, ఈ సందర్భంగా జనగామ జిల్లాలో స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందాలని, ఓటు చోరీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, జిల్లాలో పార్టీ బలోపేతం చేయుటకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వానికి కార్యకర్తలకు సమన్వయం చెయ్యకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై నూతన అధ్యక్షులకు కాంగ్రెస్ అధిష్టానం సూచనలు చేశారు. ఈ సందర్భంగా ధన్వంతి లకావత్ పార్టీ అధ్యక్షులకు, పార్టీ ఇంచార్జీ లకి కృతజ్ఞతలు తెలిపారు..

# బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

## - గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పల్లా



దేవరుప్పుల డిసెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాడబోయిన రాజు వడ్లకొండ కుమార్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు సుందర్ రాంరెడ్డి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు నూతనంగా పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ లో చేరిన ప్రతి నాయకుడికి కార్యకర్తకు సముచిత స్థానం గౌరవం లభిస్తుందని పార్టీ ఎల్లవేళలా వారికి వారి కుటుంబాలకు అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఏఎంసీ మాజీ డైరెక్టర్ కూతాటి నరసింహులు ఇంటి మల్లారెడ్డి సంజీవరెడ్డి గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# పారదర్శకమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత పోలీసులదే

## - వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్
## - వర్ధన్నపేట ఎసిపి అంబటి నరసయ్య



దేవరుప్పుల డిసెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన పారదర్శకమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత పోలీసులదేనని వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ వర్ధన్నపేట ఎసిపి అంబటి నరసయ్య పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల పాలకుర్తి కొడకండ్ల మండలాల పోలీస్ సిబ్బందికి సూచించారు. ఆయా మండలాల పరిధిలోని ఏర్పాటు చేసిన నామినేషన్, పోలింగ్ కేంద్రాలను వారు బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరిగేలా పని చేయాలని పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛిత పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, అభ్యర్థులకు పారదర్శకమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి సిబ్బందిపైన ఉందని పేర్కొన్నారు. ఎన్నికల్లో శాంతి భద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. ఎన్నికల ప్రక్రియను భంగ పరచాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నియోజకవర్గంలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఆకస్మిక పరిశీలనలో పాలకుర్తి ఎస్ఐ పవన్ కుమార్, దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# కన్నెబోయిన గూడెం నుండి కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు



జనగామ టౌన్ డిసెంబర్ 3మేజర్ న్యూస్ సూర్య : జనగామ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో నర్మెటమండలం కన్నెబోయిన గూడెం గ్రామం నుండి కాంగ్రెస్ బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీ లో చేరిన నాయకులు చేరిన వారిలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడికంటి రాజయ్య కాంగ్రెస్ పార్టీ గౌడ సంఘము నాయకులు జంగోని కర్ణాకర్ గ్రామ బీజేపీ పార్టీ బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు దారవత్ రాములు గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ దారవత్ జయరాం కాంగ్రెస్ నాయకులు రాజబోయినయాకయ్య కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ యూత్ అధ్యక్షులు దిండిగాలా కర్ణాకర్ , కాంగ్రెస్ గ్రామ శాఖ యూత్ ఉపాధ్యక్షులు గుడిపెల్లి సదేశ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ సతీష్,బానోత్ శ్రీనివాస్,గుడిపెల్లి యాదగిరి,కాటబోయిన గోవర్ధన్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంతి రాజలింగం మాజీ ఎంపిటిసి బిక్షపతి. గ్రామ శాఖ అధ్యక్షులు ఉచ్చంతల లక్ష్మీనారాయణ బైరగోని శ్రీనివాస్ బానోతు రమేష్. మహమ్మద్ యాకుబ్ పాషా క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# భారత్ వికాస్ పరిషత్ (బీవీపీ) చారిటబుల్ ట్రస్ట్ సేవలు హర్షనీయం

## - కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి





హసన్ పర్తి, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య). భారత్ వికాస్ పరిషత్ ట్రస్ట్ హైదరాబాద్ వారు పేద విద్యార్థులను అక్కున చేర్చుకుని వారికి ఉపకార వేతనాలను అందించడం హర్షణీయమని ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్లో బి.వి.పి ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో భారత వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని తల్లిదండ్రులు గర్వపడేలా తమ లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ఈ మార్పు అనేది ఒక వ్యక్తి పూనుకుంటేనే సాధ్యపడుతుంది అని గాంధీ, అబ్దుల్ కలాం, ఆజాద్ ల జీవితాలే దానికి నిదర్శనమని ప్రశాంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులు స్వామి వివేకానందుని స్ఫూర్తితో తమ వ్యక్తిత్వ నిర్మాణం చేసుకోవాలన్నా రూ. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన బి.వి.పి తెలంగాణ ప్రాంత కార్యదర్శి శివరామకృష్ణ మాట్లాడుతూ.. ట్రస్ట్ చైర్మన్ అశ్విని సుబ్బారావు ఆలోచన మేరకు ట్రస్టును 600 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000 అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం హైదరాబాద్ నగరంలో చదివే విద్యార్థులకు మాత్రమే 300 మందికి ఉపకార వేతనాలు అందించినట్లు పేర్కొన్నారు. ప్రాక్టీసింగ్ హై స్కూల్ ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు వీరభద్రం తో పాటు బి.వి.పి బాధ్యులు చంచల్ అగర్వాల్, కే.సత్యనారాయణ, బి.వెంకట్ రెడ్డి, ఏ.సంతోష్ రెడ్డి, వివేకానంద ప్రసాద్, విసి. రామారావు, దామోదర్, రాములు, నివేదిత తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా హనుమకొండ, వరంగల్ లోని పాఠశాలలకు చెందిన 16 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000 చొప్పున పంపిణీ చేశారు. వారిలో ప్రభుత్వ పాఠశాల హనుమకొండ నుంచి ఎం.రాజేష్, సిహెచ్.సిద్ధార్థ, మర్కాజి హై స్కూల్ నుంచి పి.సాయి వర్షిత్, ఏ.విష్ణు ప్రభుత్వ పాఠశాల జులైవాడ నుంచి సలీమా బేగం, వి.నందిని ప్రభుత్వ బాలిక పాఠశాల లష్కర్ బజార్ నుంచి బి హరిణి, ఎస్.రాగిణి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుబేదారి నుంచి బి.సాత్విక్, కే. మానస, సిహెచ్. పావని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్ నుంచి టి.శిరీష, జి.చరణ్, నాగార్జున ప్రైమరీ హై స్కూల్ నుంచి సిహెచ్.ఆరాధ్య, సిహెచ్.అభిజ్ఞ, జెడ్పిహెచ్ఎస్ హసన్పర్తి నుంచి డి.రిషిక్ ఉన్నారు. విద్యార్థుల పేరెంట్స్, సింగిల్ మదర్స్, పాఠశాల ఉపాధ్యాయులు హాజరైనారు.

# కాంగ్రెస్ లో చేరిన మాజీ సర్పంచ్ కార్యకర్తలు

## – కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి



దేవరుప్పుల డిసెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ చింత సోమయ్య గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు చింత బిక్షమయ్య, చింత సాయి సహా పలువురు బుధవారం బీఆర్ఎస్ పార్టీని వీడి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకుని అధికారికంగా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి కొత్తగా చేరిన నాయకులను ఆహ్వానిస్తూ కామారెడ్డిగూడెం నుంచి ఈ కీలక నాయకుల చేరిక కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూర్చిందని ప్రజలు మార్పు కోరుకుంటున్నారు గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వమే సరైన మార్గం అనే నమ్మకంతో ప్రజలు మా వైపు వస్తున్నారని పేర్కొన్నారు. నూతనంగా పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తమ సేవలను కొనసాగిస్తామని కాంగ్రెస్ పార్టీలో చేరడం తమకు గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓడపల్లి పుల్లయ్య మాజీ ఎంపీటీసీ మహమ్మద్ జాకీర్ హుస్సేన్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి గులాం రసూల్ సీనియర్ నాయకులు ఆవుల సురంజన్ రెడ్డి దుద్దుల సత్తయ్య పులిపంపుల భాస్కర్ ఎన్ ఎస్ యు ఐ మండలాధ్యక్షుడు కొంగరి ఉమేష్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీత్యతండాలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

## – ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో 25 మంది కాంగ్రెస్‌లో చేరిక



దేవరుప్పుల డిసెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలం సీత్యతండాలో స్థానిక ఎన్నికల వేళ రాజకీయ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. గ్రామానికి చెందిన 25 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బుధవారం ఆ పార్టీకి రాజీనామా చేసి, అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిక కార్యక్రమం పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా చేరిన కార్యకర్తలకు ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. కొత్తగా చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ.. గ్రామంలో అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, యువత కోసం అవకాశాల కల్పనలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కృషి తమను ఆకట్టుకుందని, అందుకే బిఆర్ఎస్‌ను విడిచి కాంగ్రెస్ వైపు వస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. సీత్య తండా నుంచి 25 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరడం ఎంతో ఆనందంగా ఉంది. గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తాం. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెంచుకోవడం ఇదే నిదర్శనం అని అన్నారు. సీత్య తండాలో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. సీత్య తండాలో జరిగిన ఈ చేరికలతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు సీనియర్ నాయకులు బోనగిరి యాకస్వామి మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు, సిత్యా తండా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఏంపిపిఎస్ హరిజన కాలనీలో క్రీడా పోటీలు నిర్వహించిన ప్రధానోపాధ్యాయురాలు







కొడకండ్ల, డిసెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండలంలోనీ ఏంపిపిఎస్ హరిజన కాలనీలో ఉన్న పాఠశాల లో ఉన్న విద్యార్థులకు బుధవారం రోజున ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి అందులో గెలిచిన వారికి బహుమతులు అందించారూ. వికలాంగులు శరీరానికే కానీ మనసుకు కాదు అని, గుర్తించాలి అని అన్నారు. గతంలో ప్రపంచంలో ఎంతోమంది వికలాంగులు ఎన్నో రకాలైనటువంటి రంగాలలో ముందుండి నడిపించుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం మరియు టీచర్లు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు సిఆర్పి తదితరులు పాల్గొన్నారు.



# సంకల్పంతో ప్రయత్నిస్తే వైకల్యం పరాజయం పొందక తప్పదు

## - మండల విద్యాశాఖాధికారి కొమురయ్య



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 03,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మండల విద్యా వనరుల కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగాం సహిత విద్య జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని వికలాంగుల హక్కులు, శ్రేయస్సు, గౌరవం గురించి సమాజానికి అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో సమగ్ర శిక్ష ప్రముఖ పాత్ర వహిస్తుందని సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అందరి పిల్లలలాగే దివ్యాంగ పిల్లల చదువు కొరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సమాజంలో దివ్యాంగులకు అందరూ అండగా ఉండాలన్నారు. దివ్యాంగులు సంకల్ప బలంతో ప్రయత్నిస్తే, వైకల్యం పరాజయం పొందక తప్పదన్నారు. విభిన్న ప్రతిభావంతుల్లో కూడా అసాధారణమైన ప్రతిభ దాగి ఉంటుందని, దానినీ గుర్తించి ప్రోత్సహిస్తే దివ్యాంగుల అద్భుతమైన ఫలితాలను సాధిస్తారని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు సమగ్ర శిక్షా ద్వారా అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ప్లేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్, ప్రాథమిక పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ప్రణీత, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు కొన్నె రాజు, దుస్స ప్రవీణ్, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్ రామ తులసి, మండల విద్యా వనరుల కేంద్ర సిబ్బంది గిరి, సునీత, లవన్, వెంకటేశ్వర్లు, శ్రీలత, రమేష్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి సీతక్క



గోవిందరావుపేట, డిసెంబర్ 3 (మేజర్ న్యూస్ సూర్య) గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన రామగిరి జగదీష్ కూతురికి నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అనిల్ యాదవ్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## లారీ డ్రైవర్ పై కేసు నమోదు

మహాదేవపూర్. డిసెంబర్ 3.మేజర్ న్యూస్ సూర్య, లారీని అతివేగంగా అజాగ్రత్తగా నడిపిన డ్రైవర్ పై మహాదేవపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా జంగేడు గ్రామానికి చెందిన మల్లాడి మహేందర్ రెడ్డి లారీని అజాగ్రత్తగా మితిమీరిన వేగంతో లారీని నడిపినందుకు గాను అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహాదేవపూర్ పోలీసులు తెలిపారు

## మండల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

### – డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్



నెల్లికుదురు డిసెంబర్3 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోనిఅన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో బాలాజీ నాయక్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని గుర్తించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, గ్రామాలలో మరింత అభివృద్ధి జరగాలంటే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలి

### - హిందువుల సెంటిమెంట్‌ను కించపరిస్తే చూస్తూ ఊరుకోం



పరకాల, డిసెంబర్ 3 (మేజర్ న్యూస్ సూర్య) హిందూ దేవతలను అవమానించే రీతిలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బుధవారం బిజెపి ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో నిరసన నిర్వహించారు. పట్టణ బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ సిఎం పదవిలో ఉన్న వ్యక్తి ప్రజల భక్తి భావాలను, హిందూ దేవతల గౌరవాన్ని దెబ్బతీయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఇది సీఎం బాధ్యతారాహిత్యమైన ప్రవర్తన అని తీవ్రంగా మండిపడ్డారు. హిందూ మతాన్ని అవమానించే వ్యాఖ్యలు చేయడం పై వారు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. "హిందువుల సెంటిమెంట్‌ను కించపరిచే ఏ ప్రయత్నాన్నైనా బీజేపీ అసలు సహించదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ భావాలను కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం తాకట్టు పెట్టుబోతుందా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి నాయకత్వం వహించే వ్యక్తి ఇలాంటి వ్యవహారం చేస్తే రాష్ట్రంలో మతసహనం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.సీఎం వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, జిల్లా నాయకులు బెజ్జంకి పూర్ణ చారి, మారేడుగొండ భాస్కరాచారి, కుక్కల విజయ కుమార్, దంచనాదుల సత్యనారాయణ, నాయకులు పావుశెట్టి శ్రీనివాస్, పైండ్ల రంజిత్, వెనిశెట్టి శారద, కానుగుల గోపీనాథ్, కోడల లింగమూర్తి ,ఆకుల రాజేందర్, సోమరాజ్, బూత్ అధ్యక్షులు సారంగ నరేష్, ముత్యాల దేవేందర్, సంఘ నరేష్, కాగితపు చంద్రమోహన్, పెండెల రామకృష్ణ, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి మండలంలో నామినేషన్ల ఉపసంహరణ

### – గాంధీనగర్, వీర్లగడ్డ తండా ఏకగ్రీవం

భీమదేవరపల్లి, డిసెంబర్ 03 (మేజర్ న్యూస్ సూర్య) : గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ బుధవారం ప్రశాంతంగా జరిగింది. పలువురు అభ్యర్థులు పోటీ నుంచి వైదొలగడంతో మండలంలో రెండు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా నిలిచాయి. గాంధీనగర్ సర్పంచ్‌గా కేతిరి లక్ష్మారెడ్డి, వీర్లగడ్డ తండా సర్పంచ్‌గా గుగులోతు పూర్ణిమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా 232 వార్డు స్థానాల్లో 66 ఏకగ్రీవం కాగా, మిగిలిన 166 స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

## డిజిటల్ అరెస్ట్ బెదిరింపులను నమ్మొద్దు





జనగామ టౌన్ డిసెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య : జనగామ టౌన్ లో "సీపీ ఆదేశాల మేరకు ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" అవగాహన కార్యక్రమం జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి ఏబీవీ జూనియర్ కాలేజ్, జనగాంలో అవగాహన సదస్సు నిర్వహించారు. డిజిటల్‌గా అరెస్ట్ చేస్తామని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేసే సైబర్ నేరగాళ్ల మాటలను నమ్మి ఎవరూ మోసపోవద్దని అధికారులు విద్యార్థులను హెచ్చరించారు."ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం భాగంగా, జనగాం సీఐ సత్యనారాయణ రెడ్డి ఎస్ ఐ చెన్నకేశవులు మరియు పోలీసు సిబ్బంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మోసాలు, వాటి నివారణపై వివరంగా అవగాహన కల్పించారు.అధికారుల సూచనలు:మీ వ్యక్తిగత సమాచారాన్ని ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ లు ఎవరితోనూ పంచుకోవద్దు.అపరిచిత లింకులు, ఫైల్ అటాచ్‌మెంట్లను క్లిక్ చేయకండి, తెరవకండి.డిజిటల్ అరెస్ట్" పేరుతో వచ్చే బెదిరింపులను అసలు నమ్మకండి.డబ్బు బదిలీ చేయమని, నగదు తీసుకురమ్మని చెప్పే ఎలాంటి అభ్యర్థనలను పట్టించుకోకండి.మీరు ఏదైనా సైబర్ మోసానికి గురయ్యారని అనుమానం వచ్చిన వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను లేదా సంబంధిత అధికారులను తప్పనిసరిగా సంప్రదించండి అని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ



హసన్ పర్తి, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య). బిజెపి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ బుధవారం 66వ డివిజన్ కార్పొరేటర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గురుమూర్తి శివకుమార్ నివాసానికి ఇచ్చేశారు. ఇటీవల వివాహం జరిగిన వారి కుమార్తె ఉమాభారతి–సాయిరాజ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడారు. కార్యకర్తలు ఈటల రాజేందర్ ను శాలువాతో సత్కరించారు. పంచాయతీ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పిట్టల కుమారస్వామి, చకీలం రాజేశ్వరరావు, మరపల్లి రామచంద్ర రెడ్డి, పెద్దమ్మ శ్రీనివాస్, నరేష్, పెద్దమ్మ నాగరాజు, తాళ్ల రమేష్, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మూడు గ్రామపంచాయతీలో సర్పంచులు ఏకగ్రీవం







తాడ్వాయి డిసెంబర్ 03మేజర్ న్యూస్ సూర్య : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం మండలంలోని మూడు గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలు ఏకాగ్రీవంగా ఎన్నికయ్యారు. అంకంపల్లి ఇర్పా వెంకటేశ్వర్లు, పంబపూర్ ముక్తి శ్రీను, నర్సాపూర్ యాప కళ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నా ఎన్నికకు సహకరించిన మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షుడు అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణి, మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లచ్చుపటేల్, నాయకులు గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో అందరిని కలుపుకొని పోయి గ్రామ అభివృద్ధికి పాటుపడతాను అని వారు తెలిపారు.

# ఎన్నికల సమయంలో కేసులో ఇరుక్కోవద్దు

## - ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
## - సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయొద్దు
## - తరిగొప్పుల ఎస్సై శ్రీదేవి

తరిగొప్పుల డిసెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల స్థానిక ఎన్నికల సమరం మొదలైంది పోటీ చేస్తున్న అభ్యర్థులు అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీల మధ్య గొడవలు జరిగే ఆస్కారం ఉండడంతో మండలంలో మేజర్ గ్రామ పంచాయతీ పాటు సమస్యాత్మకంగా ఉన్న గ్రామాలలో అభ్యర్థులు పరస్పరం ఫిర్యాదులు చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి ఇప్పుడు జరుగుతున్న గ్రామాలలో నువ్వా నేనా అన్నట్టుగా రసవత్తరంగా పోరు సాగుతున్నాయి అభ్యర్థులు ఎక్కువగా సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు దీనిలో ఒకరికి ఒకరు తిట్టుకునే అవకాశం ఉందన్న జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ శ్రీదేవి తెలిపారు పంచాయతీ ఎన్నికల పైన పోలీసులు ప్రత్యేకమైన నిఘా పెట్టారు సామాజిక ప్రసార మాధ్యమాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రచారం చేసే సమయంలో అభ్యర్థితో పాటు వారి అనుచరులు కూడా ఎన్నికల నియమావళిని అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు

సర్పంచ్ వేలం పాటలు వేస్తే

మండలంలోని పలు గ్రామాలలో వేలం పాటలు నిర్వహిస్తారని సమాచారం ఉంది ఎక్కువగా డబ్బులు పాడిన వారినే సర్పంచిగా ప్రకటించుకుని మిగతావారు ఎవరు పోటీలో లేకుండా చేస్తారు ఇది పూర్తిగా చట్టం విరుద్ధం దీనిపైన ఎవరైనా గ్రామంలోని వ్యక్తులు కానీ ప్రత్యర్థులు పోలీసులకు ఫిర్యాదు అందిస్తే చట్టపరమైన కేసులు నమోదు అవుతాయి

బిఎన్ఎస్ 163(144)

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బి.ఎన్.ఎస్ 163 (144) పిఆర్ పిసి యాక్ట్ అమలు చేస్తారు నలుగురి కన్నా ఎక్కువమంది ఒకే చోట ఉండకూడదు పోలీసుల అనుమతి లేకుండా ర్యాలీలు సమావేశాలు నిర్వహించవద్దు చేతిలో కర్రలతో లేదా మారణాయుధాలతో తిరగకూడదు అలా చేస్తే అట్టి వారి పైన కేసులు నమోదు చేస్తామన్నారు

ఎన్నికల సంఘం ఆదేశాలు

అభ్యర్థుల అనుమతి లేకుండా ప్రచారం చేయరాదు పోలింగ్ కు 48 గంటల ముందు ప్రచారం ఆపివేయాలి లేకుంటే ఉల్లంఘన కింద పరిగణిస్తారు బిఎస్ఎఫ్ చట్టంలోనే 169 నుంచి 177 శిక్షలతో పాటు పంచాయతీరాజ్ చట్టం 2018 లోని 2012 నుంచి 2019 ప్రకారం అట్టి వారి పైన కేసులు నమోదు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది దీనిలో భాగంగా వారి పైన చర్యలు తప్పవు అన్నారు

మద్యం అమ్మకాల పైన ఆంక్షలు

పల్లెల్లో బెల్ట్ షాపులు ంగొలుసు దుకాణాలు) ఏర్పాటు చేసిన అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని పంచుతూ పట్టుబడిన అట్టి వారిపైన కేసులు పెట్టడంతో పాటు ఆప్కారి చట్టం కింద జరిమానాలతో పాటు శిక్షలు విధిస్తారు

సామాజిక మాధ్యమాల్లో ప్రత్యర్థులను విమర్శిస్తూ పోస్టులు గానీ వీడియోలు గానీ దూషించడం చేస్తున్నట్లు ఎవరైనా ఫిర్యాదులు ఇస్తే ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసు కింద కేసు నమోదు చేస్తారు. పోటీ ఎక్కువగా ఉన్నచోట గొడవ జరిగే అవకాశాలు ఉన్నందున వారిపై బి.ఎన్.ఎస్ సెక్షన్ల కింద చర్యలు తీసుకుంటారు ఆయుధాలు నిల్వ , దాడులు చేసుకోవడం వంటి సందర్భాలలో బిఎస్ ఎన్ పాటు పంచాయతీరాజ్ చట్టం ప్రకారం కేసులు పెడతామని ఇట్టి విషయాలు తరిగొప్పుల మండల ప్రజలందరూ గమనించాలని ఎస్ఐ శ్రీదేవి తెలిపారు.



# అధికారులపై చర్యలు తీసుకోవాలి

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 03, మేజర్ న్యూస్( సూర్య): జనగామ జిల్లాలో గతంలో కలెక్టర్ గా పని చేసిన కలెక్టర్ శివలింగయ్య ఇతర అధికారులపై నమోదు అయిన కేసులో పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్ మాదిగ ,జాతీయ కార్యాలయం ఇన్చార్జి ఇనుముల నరసయ్య మాదిగలు డిమాండ్ చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా డీసీపీని కలిసి వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ గ్రామంలోని మహోదయ గ్రామైక్య సంఘం నిర్వహణలో ఎలాంటి ఆధారం లేకుండానే అవినీతి జరిగిందని ఏపిఎం కవిత తప్పుడు ఆడిట్ రిపోర్టు ఇవ్వడంతో వివోఏ గా చాడ సునీతను అక్రమంగా కుట్రపూరితంగా తొలగించారని వారు ఆరోపించారు. ఈ విషయంలో సునీత తనపై మోపిన ఆరోపణలు 1)4100500 2) 2971293 3)2053970 ఇలా మూడుసార్లు మూడు రకాలుగా ఫ్రాడ్ జరిగిందని లేఖలు పంపించిన దానిలో నిజంలో లేదన్నారు. ఎలాంటి రికార్డులు బ్యాంకు స్టేట్మెంట్లు ఎలాంటి ఆధారం లేకుండా చేసిన తప్పుడు లెక్కలపై విచారణ చేయించాలని అప్పటి డిఆర్డిఏ పిడి గూడూరు రామిరెడ్డి కలెక్టర్ ను ఇతర అధికారులను ఎన్ని సార్లు కలిసి మొరపెట్టుకున్న పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఈ విషయంలో ఆర్టిఐ ద్వారా సంఘం యొక్క ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే పుస్తకాలను ఒక ప్రైవేట్ ఆడిట్ కంపెనీతో తనిఖీలు చేసిన ఎలాంటి అవకతవకలు జరగలేదని నిర్ధారించారని తెలిపారు. ఈ రిపోర్టు పట్టించుకోకుండా ఆమెను ఒక దోషీలా చిత్రీకరిస్తూ అవమానాలు గురి చేయడం జరిగిందన్నారు. ఆ తరువాత ఈ విషయంలో సునీత పోరాటం చేస్తూనే న్యాయస్థానాన్ని ఆశ్రయించగా కోర్టు ఆదేశాలతో గత డిసెంబర్లో స్థానిక పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు అయ్యిందని తెలిపారు. వెంటనే ఎఫ్ఐఆర్ నమోదైన అధికారులు అరెస్టు చేయాలని స్టేషన్ ఘనపూర్ ఎసిపిని కలిసి వినతిపత్రంఅందజేయడం జరిగిందని అన్నారు.సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు నలిమెల నాగరాజు మాదిగ, మండల ఇంచార్జ్ గాదె శ్రీధర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుర్రం నవీన్ మాదిగ, మంద శ్రీనివాస్ మాదిగ,అశోక్ మాదిగ,చాడా ఏలియామాదిగ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతీ సబ్ స్టేషన్ లో ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాటుకు చర్యలు

## - ఎస్ఈ జనగాం ఎన్పిడిసిఎల్ సిహెచ్ సంపత్ రెడ్డి





స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 03,మేజర్ న్యూస్(సూర్య) :స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఎస్ఈ ఆపరేషన్ జనగాం టిజిఎన్పిడిసిఎల్ సిహెచ్ సంపత్ రెడ్డి పర్యటించి 132/33కేవి మరియు 33/11కేవి విద్యుత్ ఉప కేంద్రాలతో పాటు,విద్యుత్ నియంత్రికల మరమ్మత్తు, కేంద్రం,నూతన డిఈ కార్యాలయం భవన సముదాయ నిర్మాణ పనులను బుధవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ రాబోయే వేసవిలో నిరంతరాయ సరఫరా ఇవ్వడానికి సిబ్బంది ఇప్పటినుంచే ఏర్పాట్లు చేయాలని,అందులో భాగంగా ప్రతీ విద్యుత్ నియంత్రికల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించి టాంగ్ టెస్టర్ ద్వారా రీడింగ్లను నమోదు చేసి సరఫరాలో హెచ్చు తగ్గులను సరిచేయాలన్నారు.సంబంధిత అధికారులు పట్టణ కేంద్రాల్లోని ఓవర్లోడ్ నియంత్రికలతో పాటు మూడు వైర్ల లైన్ల వివరాలను అందించాలన్నారు.అదే విధంగా విపత్కర సమయాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడితే ప్రతీ విద్యుత్ ఉప కేంద్రానికి ప్రత్యాన్మాయ సరఫరా అందుబాటులో ఉండే విధంగా 33కేవి లైన్ల వివరాలను అందించాలని పేర్కొన్నారు.విద్యుత్ నియంత్రికల మరమ్మత్తు కేంద్రాల్లో పర్యటించి వినియోగదారులకు ఇబ్బంది లేకుండా నియంత్రికలను ఎప్పటి కప్పుడు మరమ్మత్తులు చేసి తొందరగా అందించాలన్నారు.ఈసందర్భంగా నూతన డిఈ కార్యాలయ భవణ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగత పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ప్రతీ ఒక్కరూ భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో డిఈ ఆపరేషన్ ఘనపూర్ బి.సారయ్య, డిఈ ఎంఆర్టి విజయ్ కుమార్,ఏడిఈ టెక్నీకల్ భద్రయ్య,ఏడిఈ ఆపరేషన్ ఘనపూర్ పి.రణధీర్ రెడ్డి,ఏఈ టెక్నీకల్ ఎం. శ్వేత,ఏఈ ఆపరేషన్ ఘనపూర్ టౌన్ పి.శంకర్,సబ్ ఇంజనీర్ పి.సాధన,బి.హరిత సిబ్బంది లైన్ ఇన్స్పెక్టర్ ఓ.యాదగిరి,లైన్మెన్ వాసం శ్రీధర్,అన్వర్ పాషా,రాజు,శేఖర్ పాల్గొన్నారు.

# నైనాలలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ అభ్యర్థి యాసం సంధ్య రమేష్



నెల్లికుదురు డిసెంబర్ 3 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నైనాల గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి యాసం సంధ్య రమేష్ గెలుపు దిశగా దూసుకు పోతున్నారు. గతంలో రమేష్ తండ్రి ఎంపీటీసీగా బాధ్యతలు నిర్వహించి ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు చేయడంలోతన బాధ్యతను నిర్వహించారని అదే బాటలోప్రస్తుతం అదే కుటుంబానికి చెందినవారి కోడలు సంధ్య గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని,గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటారని బరోసా కల్పిస్తున్నారు.గ్రామం లోని ప్రధాన సమస్యల మహిళల అభివృద్ధి వృద్ధుల పెన్షన్లు పలు అభివృద్ధి పనులపై ప్రణాళిక బద్ధంగా అడుగులువేస్తూప్రచారంనిర్వహిస్తున్నారు.గ్రామస్తులుసహకరిస్తే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిచి అభివృద్ధి చేసి చూపిస్తామని ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు.తమపై నమ్మకంతో గ్రామస్తులు తమ అమూల్యమైన